ESTD : 1999
# విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY
## స్టేట్ విజన్
STATE VISION
శుక్రవారం 3-07-2026 పేజీలు : 16

## స్పీడ్ పోస్ట్ ద్వారా దేశవ్యాప్తంగా గంజాయి సరఫరా

**అంతర్రాష్ట్ర ముఠా గుట్టు రట్టు..!**
**జార్ఖండ్ కేంద్రంగా సాగుతున్న భారీ నెట్‌వర్క్**
**ప్రధాన నిందితుడి అరెస్ట్,**

10 పేజీలో...



## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన ఆదివాసి ,గిరిజన శాసన సభ్యులు



సచివాలయంలో మంత్రి సీతక్క నేతృత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన ఆదివాసి ,గిరిజన శాసన సభ్యులు. పలు అంశాలపైన సీఎంకి వినతి పత్రాలు అందించిన ఎంఎల్ ఏ లు..ఏజెన్సీ ప్రాంతంలోని నియోజకవర్గాల్లో అదనం గా 2 వేల ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి..పోడు భూములకు పట్టాలు ఇవ్వడం తో పాటు ఇందిర గిరి జల వికాసం పథకం అమలు చేయాలి.. గిరిజన ఆశ్రమ పాఠశాలలను ఇంటర్ వరకు అప్గ్రేడ్ చేయాలి..

ఐటీడీఏ లను మరింత బలోపేతం చేయాలి..ముఖ్యమంత్రి ని కలిసిన అశ్వరావుపేట ఎంఎల్ ఏ జారే ఆదినారాయణ,పినపాక ఎంఎల్ ఏ పాయం వెంకటేశ్వర్లు,ఇల్లందు ఎంఎల్ ఏ కోరం కనకయ్య,భద్రాచలం ఎంఎల్ ఏ తెల్లం వెంకట్ రావు,ఖానాపూర్ ఎంఎల్ ఏ వెడ్మ బొజ్జు..
సమావేశం లో పాల్గొన్న మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి,అడ్లూరి లక్ష్మణ్,అజారుద్దీన్ .

# రిజిస్ట్రేషన్లలో గందరగోళం

- చెల్లుబాటుపై చట్టపరమైన చిక్కులు?!
- కోర్టు హెచ్చరికలున్నా శాఖలో రాని మార్పు
- ఉన్నతాధికారుల ఒత్తిడితో జూనియర్ అసిస్టెంట్ల సతమతం
- ఉమ్మడి వరంగల్ వ్యాప్తంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో పోస్టులు ఖాళీ
- అదనపు బాధ్యతలతో నలిగిపోతున్న సిబ్బంది.. భయాందోళనల్లో ప్రజలు
- ఆదాయంపైనే ప్రభుత్వ ఫోకస్.. ఉద్యోగుల సమస్యలపై నిర్లక్ష్యం

వరంగల్ జిల్లా ప్రతినిధి జూలై 02(విజన్ ఆంధ్ర); రాష్ట్ర ఖజానాకు సింహభాగం ఆదాయాన్ని సమకూర్చే రిజిస్ట్రేషన్ శాఖ, ఉమ్మడి వరంగల్ జిల్లాలో అస్తవ్యస్తంగా తయారైంది. సిబ్బంది కొరతను సాకుగా చూపుతూ అధికారిక హోదా లేని జూనియర్ అసిస్టెంట్లతో రిజిస్ట్రేషన్లు చేయించడం ఇప్పుడు శాఖలో పెద్ద చర్చకు, చట్టపరమైన వివాదాలకు

8/ పేజీలో...



దారితీస్తోంది. ప్రభుత్వ ఆదాయం పెంచుకోవడంపై చూపుతున్న శ్రద్ధ, ఆ శాఖను నడిపించే సిబ్బంది నియామకాలపై మాత్రం చూపడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

## ఎన్‌టీపీసీలో ఎల్‌టీ స్విచ్‌గేర్ శిక్షణ మాడ్యూల్ ప్రారంభం!!

16 పేజీలో...

## హైతాబాద్‌లో అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం

15 పేజీలో...

# ప్రభుత్వ ఆదాయానికి గండి..!

**పెద్దపల్లిలో యథేచ్ఛగా అక్రమ మట్టి తరలింపు**
**రాత్రింబవళ్లు లారీలతో అక్రమ రవాణా..**
**అధికారుల మౌనం.. ఫిర్యాదుదారులకు బెదిరింపులా?**
**- కలెక్టర్‌కు స్థానికుడి ఫిర్యాదు.. చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్**

13 పేజీలో...



### విజన్ ఆంధ్ర కథనానికి రెండో రోజు
## అక్రమ ఇసుక పై దాడి

రాజోలి,జులై02(విజన్ ఆంధ్ర) : రాజోలి మండల పరిధిలోని పెద్ద ధన్వాడ గ్రామంలో అక్రమ ఇసుక డంపుల పై ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ఇసుక దందా అనే కథనానికి రెండో రోజు కూడా అక్రమ ఇసుక డంపుల పై రెవెన్యూ, మైనింగ్, పోలీసు వారు దాడులు.విజన ఆంధ్ర పేపర్ లో వచ్చిన ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ఇసుక దందా కథనానికి బుధవారం నాడు 24 ట్రాక్టర్ల ఇసుకను సీజ్ చేసినట్టు రాజోలి మండల తహశీల్దార్ వివరించారు. రెండో రోజు ఉదయం నుండి మైనింగ్ ఎస్ ఆర్ ఓలు,పెద్ద ధన్వాడ గ్రామ పంచాయతీ విలేజ్ ఆపిసర్,పోలీసుల ఆధ్వర్యంలో మెరుపు దాడుల్లో అధికారికంగా 40 ట్రాక్టర్ ల ఇసుకను సీజ్ చేయడం జరిగిందని సమాచారం.కానీ 60 ట్రాక్టర్ ల ఇసుక ను సీజ్ చేసినట్టు గ్రామంలోని ప్రజలు గుసగుసలు వినిపిస్తున్నాయి.



# విద్యా ప్రమాణాల పెంపే ప్రభుత్వ లక్ష్యం

**షాపూర్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలను సందర్శించిన విద్యా కమిషన్ సభ్యురాలు జ్యోత్స్నా రెడ్డి**

**-విద్యార్థులు, ఉపాధ్యాయులతో మమేకమై విద్యా ప్రగతిపై ఆరా**

**- పాల్గొన్న మండల విద్యాశాఖ అధికారి జెమిని కుమారి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు**



కుత్బుల్లాపూర్, జూలై 2 (విజన్ ఆంధ్ర): ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా నాణ్యతను మరింత మెరుగుపరచడం, విద్యార్థులకు ఉత్తమ విద్య అందించడమే లక్ష్యంగా విద్యా కమిషన్ సభ్యురాలు జ్యోత్స్నా రెడ్డి గురువారం షాపూర్‌నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, షాపూర్‌నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె పాఠశాలల్లోని తరగతి గదులు, మౌలిక వసతులు, పరిశుభ్రత, విద్యార్థుల హాజరు, బోధన విధానాలను క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థులతో ఆత్మీయంగా మాట్లాడి వారి అభ్యాస స్థాయిని తెలుసుకున్నారు. ఉపాధ్యాయులతో సమావేశమై విద్యా ప్రమాణాల పెంపు, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. ప్రభుత్వ విద్యా సంస్కరణలను సమర్థవంతంగా అమలు చేసి ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందేలా కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతులు, విద్యా సదుపాయాలపై సంబంధిత అధికారులతో సమన్వయం చేసి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని జ్యోత్స్నా రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ మండల విద్యాశాఖ అధికారి జెమిని కుమారి, షాపూర్‌నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు శ్రీకాంత్ రెడ్డి, షాపూర్‌నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వరంగల్ కమిషనర్ ధర్మసాగర్ రిజర్వాయర్ సందర్శన



హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలోని ధర్మసాగర్ రిజర్వాయర్‌ను వరంగల్ కమిషనర్ సందర్శించారు. రిజర్వాయర్‌లోని నీటి నిల్వలు, నిర్వహణ, భద్రతా చర్యలు మరియు పరిసర ప్రాంతాల పరిస్థితులను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడిన కమిషనర్, రిజర్వాయర్ నిర్వహణలో నిర్లక్ష్యానికి తావులేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని అప్రమత్తంగా ఉండాలని, ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది మరియు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధల నడుమ పోచమ్మ అమ్మవారి ఆలయ పునర్నిర్మాణం – విగ్రహ ప్రతిష్ఠాపన

**- బోనాల నాటికి ఆలయాన్ని భక్తులకు అందుబాటులోకి తెచ్చిన కమిటీ సేవలు ప్రశంసనీయం: మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్**



జగద్గిరిగుట్ట, జూలై 2 (విజన్ ఆంధ్ర) : జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని సంజీపురి కాలనీలో శ్రీ పోచమ్మ అమ్మవారి ఆలయ పునర్నిర్మాణం, విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం గురువారం భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ కార్పొరేటర్లు కొలుకుల జగన్, మంత్రి సత్యనారాయణ, సురేష్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందారు.

ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న ఆలయ కమిటీ సభ్యులను అభినందించారు. తెలంగాణ సంస్కృతి, ముఖ్యంగా హైదరాబాద్ సంప్రదాయంలో బోనాల ఉత్సవాలకు విశిష్ట స్థానం ఉందని పేర్కొన్నారు. భగవంతుని ఆరాధించడం ద్వారా మానసిక ప్రశాంతతతో పాటు క్రమశిక్షణ, సామాజిక బాధ్యత పెంపొందుతాయని అన్నారు.

రానున్న బోనాల ఉత్సవాల నాటికి ఆలయ పునర్నిర్మాణ పనులను పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తీసుకువచ్చిన ఆలయ కమిటీ సభ్యుల సేవలు అభినందనీయమని కొనియాడారు. ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు అరుణ్ రెడ్డి, ప్రవీణ్ కుమార్ గుప్తా, శ్రీనివాస్, బాలు, శ్రీకాంత్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, బాబు, భాస్కర్, సునీల్ రెడ్డి, సంపత్ రెడ్డి, బసవేశ్వర్‌తో పాటు కాలనీవాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్‌లో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**-రూ.3.50 లక్షల ఆర్థిక సాయం లబ్ధిదారులకు అందజేత**

**-అనారోగ్య బాధితులకు ప్రభుత్వ అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి**

**-అర్హులైన ప్రతి ఒక్కరూ సీఎంఆర్ఎఫ్‌ను వినియోగించుకోవాలి: కూన శ్రీనివాస్ గౌడ్**

**-కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలుకు కట్టుబడి ఉంది**

**-లబ్ధిదారులకు చెక్కులు అందజేసిన డీసీసీ ఉపాధ్యక్షులు**

కుత్బుల్లాపూర్, జూలై 2 (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు అనారోగ్యంతో వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందిన బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన రూ.3.50 లక్షల విలువైన చెక్కులను డీసీసీ ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్ గురువారం షాపూర్ నగర్‌లోని తన నివాసంలో పంపిణీ చేశారు. వెంకట్రావు, లావణ్య, మోహన్, శంకర్ నాయుడు, స్వరూప తదితరులు వైద్య చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా, వారి దరఖాస్తులను పరిశీలించిన అనంతరం ప్రభుత్వం మొత్తం రూ.3.50 లక్షల ఆర్థిక సాయాన్ని మంజూరు చేసింది. ఈ మేరకు చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా కూన శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, ఆర్థిక ఇబ్బందులతో వైద్య చికిత్స పొందలేని నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్ బాబు నాయకత్వంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ప్రతి అర్హుడికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. ఆర్థిక చేయూత అందించిన రాష్ట్ర ప్రభుత్వానికి, తమ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేసిన డీసీసీ ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్‌కు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఏనుగుల శ్రీనివాసరెడ్డి, సీహెచ్ బుచ్చిరెడ్డి, మోతే శ్రీనివాస్ యాదవ్, షాకీర్, రఘు గౌడ్, వెంకట్ రెడ్డి, శంకర్ గౌడ్, చోటు బాయ్, లక్ష్మణ్, కనకరాజు, రాకేష్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ చట్టాన్ని యథావిధిగా కొనసాగించాలి

**-షాపూర్‌నగర్‌లో సీఐటీయూ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ**

**-నాలుగు కార్మిక కోడ్‌లను ఉపసంహరించుకోవాలని డిమాండ్**

**-రైతులు, వ్యవసాయ కార్మికుల ప్రయోజనాల పరిరక్షణకు పిలుపు**



కుత్బుల్లాపూర్, జూలై 2 (విజన్ ఆంధ్ర): గ్రామీణ పేదల జీవనోపాధికి భరోసాగా నిలుస్తున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యథావిధిగా కొనసాగించాలని, గ్రామీణ ప్రజల ప్రయోజనాలకు విరుద్ధంగా ఉన్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వి.బి.జి. రాంజీ బిల్లును కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని సీఐటీయూ కుత్బుల్లాపూర్ మండల కమిటీ డిమాండ్ చేసింది.

దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమాల్లో భాగంగా గురువారం సీఐటీయూ కుత్బుల్లాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో షాపూర్‌నగర్ రైతు బజార్ నుంచి ఉషోదయ టవర్స్ వరకు భారీ నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ కార్మిక, గ్రామీణ ఉపాధి విధానాలకు వ్యతిరేకంగా నాయకులు నినాదాలు చేస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు.

ర్యాలీ అనంతరం నిర్వహించిన సభలో సీఐటీయూ కుత్బుల్లాపూర్ మండల కన్వీనర్ కీలుకాని లక్ష్మణ్, జిల్లా కమిటీ సభ్యుడు పసుల అంజయ్య మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో కోట్లాది నిరుపేద కుటుంబాలకు ఉపాధి, ఆదాయ భరోసా కల్పిస్తున్న ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం బలహీనపరిచే చర్యలు చేపడుతోందని విమర్శించారు. పని దినాలను తగ్గించడం, నిధుల విడుదలలో జాప్యం, కూలీలకు వేతనాల చెల్లింపులో ఆలస్యం వంటి సమస్యల కారణంగా గ్రామీణ కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రతిపాదిత వి.బి.జి. రాంజీ బిల్లు అమల్లోకి వస్తే గ్రామీణ ఉపాధి వ్యవస్థ మరింత బలహీనపడడంతో పాటు వ్యవసాయ కార్మికులు, చిన్న, సన్నకారు రైతుల జీవనోపాధిపై తీవ్ర ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను అమలు చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు కార్మిక కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని, గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని మరింత పటిష్టంగా అమలు చేస్తూ అవసరమైన నిధులను సకాలంలో విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గ్రామీణ పేదల జీవనోపాధికి భరోసా కల్పించే విధానాలను కొనసాగించడం కేంద్ర ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో సీఐటీయూ కుత్బుల్లాపూర్ మండల నాయకులు కే. శ్రీను, కనకయ్య, కరుణాకర్, వీరేష్, యాదవ రెడ్డి, ఆంజనేయులు, తిమ్మప్ప, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలి



**- చింతకుంటపల్లి గ్రామ సర్పంచ్ పోచమని రమేష్ యాదవ్**

కేశంపేట విజన్ ఆంధ్ర 03 మండల పరిధిలోని చింతకొండపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు విద్యాతో పాటు క్రీడల్లో ప్రతిభను పెంచేందుకు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్రోత్సాహం అందించాలని గ్రామ సర్పంచ్ పోచమని రమేష్ యాదవ్ క్రీడ సామాగ్రి పాఠశాల విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పోచమని రమేష్ యాదవ్ ఉపాధ్యాయులు సుచరిత షాహిన్ వార్డు సభ్యులు పల్లె ముని కలమ్మ దోల శంకర్ మరియు గ్రామ యువకులు మల్లేష్ యాదవ్ నవీన్ శ్రీకాంత్ రాజు శ్రీశైలం రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను విద్యాశాఖ అధికారులు సందర్శించాలి...

## బీడీఎస్ఎఫ్ విద్యార్థి సంఘం వినతిపత్రం..




బోధన్, జులై 02(విజన్ ఆంధ్ర) : బీడీఎస్ఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా బోధన్ పట్టణంలోని మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం ఎదుట విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉమ్మడి నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు సంజయ్ తల్లారే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు సమస్యలకు నిలయంగా మారాయని,మండల కేంద్రంలో కనీస సౌకర్యాలు లేకుండా ప్రభుత్వ బడులు నడుస్తున్నాయని, కనీస మౌలిక సదుపాయాలు లేవని విద్యార్థులు మూత్రశాలలు, మరుగుదొడ్లు అదేవిధంగా వర్షాకాలం సీజన్ వ్యాధులు సంబంధించిన మెడిసిన్లు ఆయా పాఠశాలలో పెట్టాలని ఆ విధంగా చొరవ తీసుకోవాలని కోరారు. మధుమలాంచ స్కూల్ ఆకతాయిలకు అడ్డాగా మారిందని, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నారని వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వస్తువులు కల్పించాలని, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అందించే 21 వస్తువుల కిట్లు అదేవిధంగా పాఠ్యపుస్తకాలను యూనిఫామ్స్ వెంటనే అందించాలని అన్నారు. విద్యాశాఖ అధికారులు కార్యాలయానికి పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో ముఖ్యంగా ప్రభుత్వ బడులలో తనిఖీలు నిర్వహించి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి బహుజన విద్యార్థులకు న్యాయం చేకూర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో బోధన్ పట్టణ అధ్యక్షులు కిరణ్, కార్యదర్శి నరేందర్, జిల్లా నాయకులు రాజు, దీపక్, లాలూ, జీవన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పరిగూడెం ఎస్సీ కాలనీలో సీసీ రోడ్డు పనులకు శ్రీకారం

**- వీబీజీ రామజీ పథకం కింద రూ.5 లక్షలతో నిర్మాణం**



చౌటకూర్, జులై 02 (విజన్ ఆంధ్ర ):- చౌటకూర్ మండలంలోని ఉప్పరిగూడెం గ్రామ ఎస్సీ కాలనీలో గురువారం సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఘనంగా ప్రారంభించారు. వీబీజీ రామజీ పథకం కింద ప్రభుత్వం మంజూరు చేసిన రూ.5 లక్షల నిధులతో ఈ రోడ్డు నిర్మాణాన్ని చేపడుతున్నట్లు గ్రామ ప్రజాప్రతినిధులు తెలిపారు. ఈ రోడ్డు పూర్తయితే కాలనీవాసులకు రాకపోకలు మరింత సౌకర్యవంతంగా మారడంతో పాటు వర్షాకాలంలో బురద సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుంది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గొల్ల మల్లేశం కొబ్బరికాయ కొట్టి సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. గ్రామాభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న నిధులను సద్వినియోగం చేసుకుంటూ ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని ఆయన తెలిపారు. గ్రామంలోని అన్ని కాలనీల అభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మండల శివకుమార్, మహేందర్ రెడ్డి, గొల్ల అభిలాష్, బైరు రవి, గొల్ల విష్ణు, బైరు ఆనంద్‌తో పాటు గ్రామస్థులు పాల్గొని పనులు సకాలంలో పూర్తిచేయాలని ఆకాంక్షించారు.

# ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు కృషితో ఖానాపూర్ నియోజకవర్గం అభివృద్ధి వైపు

## యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం



ఉట్నూర్, జులై 02, విజన్ ఆంధ్ర : ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు కృషితో ఖానాపూర్ నియోజకవర్గం అభివృద్ధి దిశగా అడుగులేస్తుంది అని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ చొరవతో నియోజకవర్గంలోని మండలాల్లో పీఆర్ హ్యామ్ ద్వారా బీటీ రోడ్లు మంజూరు అయినట్లు నిన్న ఉత్తర్వులు రావడంతో నియోజకవర్గ ప్రజలు, కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ రోజు ఖానాపూర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఉట్నూర్ మండలం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సంబంధిత శాఖ మంత్రులు స్థానిక ఎమ్మెల్యే బొజ్జు పటేల్ చిత్రపటాలకు ఈరోజు ఉట్నూర్ మండలం ఐబీ చౌరస్తా వద్ద పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలను అందిస్తున్నాం అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రభుత్వం ప్రజలకు అండగా నిలుస్తుంది అని ఇటీవలే ఎకరానికి 6000 చొప్పున రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో జమ చేశాం అని, ఖానాపూర్ ఎమ్మెల్యే చొరవతో అనేక బీటీ రోడ్లకు నిన్ననే మంజూరు చేయించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ నాయకులు సయ్యద్ ఇక్బాల్, మెస్రం భాగ్యలక్ష్మి, ఆర్టీఏ మెంబర్ దూట రాజేశ్వర్, జైనూర్ ఎఎంసి వైస్ చైర్మెన్ బానోత్ జైవంత్, డైరెక్టర్ రాధా బాయి ఉట్నూర్ మండల అధ్యక్షుడు దాసండ్ల ప్రభాకర్, టౌన్ ప్రెసిడెంట్ సయ్యద్ నిసార్, ఉట్నూర్ సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడు ఆత్రం తిరుపతి, ఉపాధ్యక్షుడు కొద్దు పటేల్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు అరకిల్ల పరమేశ్వర్ రావ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంకుడుగుంతలతో భూగర్భజలాలు పెరుగుతాయి- చంద్రారెడ్డి

కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) జులై 02: ఇంకుడుగుంతల ఏర్పాటు చేయడం ద్వారా భూగర్భజలాలు పెరుగుతాయని పాపిరెడ్డినగర్ అధ్యక్షుడు ఉట్ల చంద్రారెడ్డి తెలిపారు. బస్తీలోని రెయిన్బో పాఠశాలలో పాఠశాల కరెస్పాండంట్ విష్ణువర్ధన్ రెడ్డి ఏర్పాటు చేసిన ఇంకుడుగుంతలను, ఏబీ ఐ డిజిటల్ స్క్రీన్ ను చంద్రారెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో నేతలు ఆర్ భగవంత రెడ్డి. ఏ ప్రభాకర్ రెడ్డి. కనక రెడ్డి డి తిరుపతిరెడ్డి పండు గౌడ్ జీ వసంత రెడ్డి గోపాల్ హెచ్ రాజ రెడ్డి లక్ష్మణ్ రాజేందర్ తోపాటుగా ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బోధన్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా పి.సమ్మయ్య...

## చారిత్రాత్మకమైన తీర్పునిచ్చిన హైకోర్టు..

బోధన్, జులై 02(విజన్ ఆంధ్ర) : బోధన్ బార్ అసోసియేషన్ 2026-27 ప్రధాన కార్యదర్శిగా పి.సమ్మయ్య ను తెలంగాణ హైకోర్టు ప్రకటించింది. మార్చిలో జరిగిన బోధన్ బార్ అసోసియేషన్ 2026-27 ఎన్నికలకు సంబంధించిన వివాదంపై తెలంగాణ హైకోర్టు మంగళవారం చారిత్రాత్మక తీర్పు వెలువరించింది. ఎన్నికల ఓట్ల లెక్కింపులో సమయ్య కు అనుకూలంగా నమోదైన ఒక ఓటును, స్వస్తిక్ గుర్తు బదులుగా టిక్ (/) గుర్తు ఉన్నదనే కారణంతో ఎన్నికల అధికారి తిరస్కరించారు. ఈ చర్యను సవాలు చేస్తూ దాఖలైన రిట్ పిటిషన్ ను విచారించిన హైకోర్టు టిక్ (వి) గుర్తు ద్వారా ఓటరు ఉద్దేశ్యం స్పష్టంగా వ్యక్తమైందని, అలాంటి ఓటును తిరస్కరించేందుకు అసోసియేషన్ బై-లాస్లో ఎలాంటి నిబంధన లేకపోవడంతో తిరస్కరించిన ఓటును చెల్లుబాటు అయ్యేదిగా గుర్తించిన హైకోర్టు సమ్మయ్య కి మొత్తం 54 చెల్లుబాటు అయ్యే ఓట్లు ప్రత్యర్థి అభ్యర్థికి 53 ఓట్లు వచ్చినట్లు ప్రకటించి, బోధన్ బార్ అసోసియేషన్ 2026-27 సంవత్సరానికి ప్రధాన కార్యదర్శిగా చట్టబద్ధంగా ఎన్నికైన అభ్యర్థిగా ఈ నెల 24న ప్రకటించింది. సంబంధిత అధికారులు ఈ తీర్పును తక్షణమే అమలు చేయాలని హైకోర్టు ఆదేశించింది. ఈ సందర్భంగా



కోర్టు ఆవరణలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సమ్మయ్య మాట్లాడుతూ తనపై విశ్వాసం ఉంచి మద్దతు తెలిపిన బోధన్ బార్ అసోసియేషన్ సభ్యులందరికి కృతజ్ఞతలు తెలిపారు. న్యాయం కోసం తన తరఫున వాదించిన న్యాయవాదులకు, సహచరులకు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు తెలియజేశారు. బార్ అసోసియేషన్ గౌరవాన్ని కాపాడుతూ, ప్రతి సభ్యునికి సమాన సేవలు అందించేందుకు పారదర్శకత, ఐక్యత, నిబద్ధతతో పనిచేస్తానన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం.గంగారెడ్డి, బార్ అసోసియేషన్ కోశాధికారి బానోత్ రమేష్, ఎగ్జిక్యూటివ్ సభ్యులు రాఘవేందర్, అనిల్ కుమార్, న్యాయవాదులు ఎస్ఎస్ఆర్ కోటేశ్వరరావు, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యలపై జూలై 10న విద్యాసంస్థల బంద్



బెల్లంపల్లి విజన్ ఆంధ్ర  రాష్ట్రంలో విద్యారంగం తీవ్ర సంక్షోభంలో ఉందని ఆరోపిస్తూ వామపక్ష విద్యార్థి సంఘాలు జూలై 10న రాష్ట్రవ్యాప్తంగా కేజీ నుంచి పీజీ వరకు విద్యాసంస్థల బంద్‌కు పిలుపునిచ్చాయి. ఖాళీ ఉపాధ్యాయ పోస్టుల భర్తీ, మౌలిక వసతుల కల్పన, హాస్టళ్లలో సౌకర్యాల మెరుగుదల, స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదల, ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల నియంత్రణ, మహిళా విద్యార్థుల భద్రత, విద్యార్థి సంఘాల ఎన్నికలు నిర్వహించడం వంటి డిమాండ్లతో బంద్ చేపడుతున్నట్లు తెలిపారు. బంద్‌ను విజయవంతం చేయాలని విద్యార్థులు, అధ్యాపకులు, తల్లిదండ్రులు, ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సబ్బని రాజేంద్రప్రసాద్, జిల్లాల శ్రీకాంత్, దాగం శ్రీకాంత్, డికొండ జతిన్, రెడ్డి చరణ్, పసులేటి వెంకటేష్, సికిందర్ తదితరులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడిగా బోనాల శంకర్



కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) జులై 02 : కూకట్‌పల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలనే లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం కీలక నిర్ణయం తీసుకుంది. గతంలో కూకట్‌పల్లి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా పనిచేసి యువతలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న బోనాల శంకర్‌ను తాజాగా కైతలపూర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా నియమించింది. పార్టీ కోసం నిరంతరం పనిచేస్తూ, ప్రతి ఉద్యమంలో ముందుండే నాయకుడికి ఈ బాధ్యతలు అప్పగించడం కార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది.

బోనాల శంకర్ నియామకం ద్వారా కైతలపూర్ డివిజన్‌లో పార్టీ సంస్థాగతంగా మరింత బలపడుతుందని కాంగ్రెస్ నాయకత్వం భావిస్తోంది. స్థానిక సమస్యలపై ప్రజల తరఫున పోరాడుతూ, యువతను కాంగ్రెస్ వైపు ఆకర్షించడంలో ఆయన కీలక పాత్ర పోషించనున్నారని నాయకులు పేర్కొంటున్నారు. త్వరలో డివిజన్ స్థాయిలో బూత్ కమిటీలు, సభ్యత్వ నమోదు కార్యక్రమాలు, ప్రజా సమస్యలపై ఉద్యమాలకు శ్రీకారం చుట్టనున్నట్లు సమాచారం.

# మర్పల్లి ఐటీఐ--ఏటీసీలో అడ్మిషన్ల గడువు జూలై 10 వరకు పొడిగింపు

**- పదో తరగతి అర్హతతో అత్యాధునిక కోర్సుల్లో ప్రవేశాలకు అవకాశం**

**- 100 శాతం ప్లేస్‌మెంట్ లక్ష్యం**

మర్పల్లి, జూలై 2 (విజన్ ఆంధ్ర): మర్పల్లి ప్రభుత్వ ఐటీఐ--అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ)లో 2026--27 విద్యా సంవత్సరానికి ప్రవేశాల కోసం ఆన్‌లైన్ దరఖాస్తుల గడువును జూలై 10, 2026 వరకు పొడిగించినట్లు ప్రభుత్వ ఐటీఐ--ఏటీసీ ప్రిన్సిపాల్ వీరమల్లేష్ తెలిపారు. పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

తెలంగాణ ప్రభుత్వం టాటా గ్రూప్ సహకారంతో రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లలో పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా అత్యాధునిక సాంకేతిక విద్యను అందిస్తున్నారు. ఆధునిక యంత్రాలు, అత్యుత్తమ ల్యాబ్‌లతో కూడిన శిక్షణ ద్వారా విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి కల్పించడంతో పాటు పరిశ్రమల్లో ఉద్యోగ అవకాశాలకు సిద్ధం చేస్తున్నారు.

ఈ కేంద్రంలో అడ్వాన్స్‌డ్ మెషినింగ్ టెక్నీషియన్, మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్, బేసిక్ డిజైనర్ అండ్ వర్చువల్ వెరిఫయర్ వంటి రెండేళ్ల కోర్సులతో పాటు ఇంజినీరింగ్ డిజైన్ టెక్నీషియన్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మాన్యుఫ్యాక్చరింగ్, మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ అండ్ ఆటోమేషన్ వంటి ఒక సంవత్సరం కోర్సులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

కోర్సు సమయంలోనే విద్యార్థులకు ఆన్-జాబ్ ట్రైనింగ్, స్టైపెండ్, అప్రెంటిస్‌షిప్ అవకాశాలు కల్పించబడతాయని, శిక్షణ పూర్తయిన అనంతరం ప్రముఖ పరిశ్రమల్లో 100 శాతం ప్లేస్‌మెంట్ కల్పించేలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి గల విద్యార్థులు జూలై 10లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాలకు ఈ్ఙ వశ్రీఖఇఖ్తుఖు.ఛ్రీజ.ఱఅ వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చని, అలాగే 8500463608, 8500463686 నంబర్లలో ఫోన్ లేదా వాట్సాప్ ద్వారా సంప్రదించాలని ప్రిన్సిపాల్ వీరమల్లేష్ తెలిపారు.

## ఈ నెల 8న నూతన బస్టాండ్‌కు శంకుస్థాపన చేయనున్న మంత్రి పొన్నం ప్రభాకర్

నాగర్ కర్నూల్ జిల్లా (విజన్ ఆంధ్ర) జూలై 02 గురువారం : నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో ప్రతిష్ఠాత్మకంగా నిర్మించనున్న నూతన బస్టాండ్ స్థలాన్ని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డా. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ ఈ నెల 8వ తేదీన నూతన బస్టాండ్ నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. నూతన బస్టాండ్ నిర్మాణంతో జిల్లా కేంద్రంలో ప్రయాణికులకు ఆధునిక సౌకర్యాలు అందుబాటులోకి రావడంతో పాటు రవాణా వ్యవస్థ మరింత మెరుగుపడుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని ఎమ్మెల్యే డా. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి పిలుపునిచ్చారు.

# లయన్స్ క్లబ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం



జన్నారం, జులై 02 (విజన్ ఆంధ్ర) : లయన్స్ క్లబ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. జన్నారం లయన్స్ క్లబ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవాన్ని గురువారం రోజున స్థానిక లయన్స్ క్లబ్ భవన్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి లయన్స్ క్లబ్ జి ల్లా సెకండ్ గవర్నర్ ఉదారి చంద్రమోహన్ హాజరై నూతన అధ్యక్షులు బందారు మారుతిరాజ్, ప్రధా న కార్యదర్శి గోలి రాము, కోశాధికారి రాజ పురో హిత రామ్ సింగ్ లతో ప్రమాణస్వీకారం చేయిం చారు. అనంతరం చంద్రమోహన్ మాట్లాడుతూ

సమాజ సేవకు సభ్యులందరు అంకితం కావాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా నూతన పి ఎస్ టి

లు మాట్లాడుతూ క్లబ్ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ సమాజసేవలో ముందుంటామని అ న్నారు. ఈ కార్యక్రమంలో రీజియన్ చైర్ పర్సన్ జక్కు భూమేష్, కార్యదర్శి కస్తూరి సతీశ్, ట్రెజరర్ అణుముల రాజన్న,జోన్ చైర్ పర్సన్ మల్లికార్జున్, మైక్రో క్యాబినెట్ మెంబర్ ఏనుగు శ్రీకాంత్ రెడ్డి, అధ్యక్ష కార్యదర్శులు తోట లచ్చన్న , ఎర్ర ప్రవీణ్ ,కోశాధికారి ప్రేమ్ సాగర్, మల్యాల బాబు, అశీజిత్ రావు, నరేందుల గోపి, కొమురెల్లి సందీప్, ఎనగం దుల సురేష్, విజయ్ కుమార్, గోలి మణి , గుండా పవన్, మల్లేష్, వావిలాల రాజు, లయన్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ పనులను సకాలంలో పూర్తి చేయాలి

**చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు పనులపై సమీక్ష**

**మండలంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సుడిగాలి పర్యటన**

**అంగన్వాడి, ప్రభుత్వ పాఠశాల, పిఏసిఎస్ లను ఆకస్మిక తనిఖీలు**

కాటారం డివిజన్ ప్రతినిధి, జులై 2 (విజన్ ఆంధ్ర) : పెండింగ్ పనులను సకాలంలో పూర్తి చేయాలని, ప్రజా సంక్షేమం, అభివృద్ధికి సంబంధించిన పనుల్లో పారదర్శకంగా, జవాబుదారీతనంగా పనిచేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. గురువారం ఆయన కాటారం మండలంలో సుడిగాలి పర్యటన చేశారు. అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) విజయలక్ష్మి, కాటారం ఆర్డీఓ రవీందర్ లతో కలిసి మండలంలోని అంకుశాపూర్ అంగన్వాడి కేంద్రాన్ని, ఉచ్చితర ప్రాథమిక పాఠశాలను, కాటారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. అనంతరం కాటారం ఆర్డీవో కార్యాలయంలో



చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన పర్యటనలో అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు పోషకాహారం, మౌలిక వసతులపై కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రీ ప్రైమరీ విద్యా బోధనకు సంబంధించి మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, నివేదికలు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. పిల్లలతో కొద్దిసేపు ముచ్చటించారు. అనంతరం ప్రభుత్వ ఉచ్చితర ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. మరుగుదొడ్లను పరిశీలించారు. మధ్యాహ్న భోజన వసతిని తనిఖీ చేశారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఉపాధ్యాయులకు, నిర్వాహకులకు సూచించారు. కాటారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడారు. రైతులకు యూరియా ఆప్ ద్వారా జరుగుతున్న పంపిణీ విధానంపై సమీక్షించారు. ఈ పోస్ ద్వారా రైతులు బుకింగ్ చేసుకున్న వివరాలు, యూరియా లభ్యత, స్టాక్ రిజిస్టర్ లను తనిఖీ చేశారు. స్టాక్ వివరాలను నోటీసు బోర్డుపై రోజువారీగా ప్రదర్శించాలని సూచించారు. అన్నదాతలకు ఎలాంటి ఇబ్బందులు కలిగించవద్దని పేర్కొన్నారు. యూరియా నిల్వలు, పంపిణీ పారదర్శకంగా జరగాలని ఆదేశించారు. కాటారం ఆర్డీవో కార్యాలయంలో చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు పనులపై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. పెండింగ్ పనులను సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలకు కావాల్సిన మౌలిక వసతుల కల్పనకు సంబంధించిన పనులను సత్వరమే పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ నాగరాజు, డి ఏ ఓ మండల వ్యవసాయ అధికారి పూర్ణిమ, పిఏసిఎస్ సీఈవో ఎడ్ల సతీష్, వ్యవసాయ విస్తరణ అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# చేవెళ్లలో ప్రైవేట్ పాఠశాలల్లో పుస్తకాల పేరుతో దోపిడీ?

- స్కూళ్లలోనే నోట్‌బుక్స్, పుస్తకాల విక్రయాలు..
- తల్లిదండ్రులపై భారంగా మారిన వ్యవస్థ
- ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా యాజమాన్యాల వ్యవహారం?
- వెంటనే తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకోవాలని డిమాండ్

చేవెళ్ల, జూలై 02 (విజన్ ఆంధ్ర): చేవెళ్లలోని పలువురు ప్రైవేట్ పాఠశాలల్లో పుస్తకాల పేరుతో వ్యాపారం జోరుగా సాగుతోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. విద్యార్థులకు అవసరమైన పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్‌ను పాఠశాల ఆవరణలోనే విక్రయిస్తూ తల్లిదండ్రులపై అధిక ఆర్థిక భారం మోపుతున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నర్సరీ విద్యార్థుల పుస్తకాలకే రూ.3 వేల వరకు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. బహిరంగ మార్కెట్‌లో కొనుగోలు చేసే అవకాశాన్ని లేకుండా చేస్తూ పాఠశాలల్లోనే కొనుగోలు చేయాలని ఒత్తిడి తెస్తున్నారని తల్లిదండ్రులు చెబుతున్నారు. గత విద్యా సంవత్సరానికి సంబంధించిన ఫీజు బకాయిలు ఉన్నాయనే కారణంతో



కొందరు విద్యార్థులకు పుస్తకాలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్న ఘటనలు కూడా చోటుచేసుకుంటున్నాయని సమాచారం. ప్రభుత్వ నిబంధనలను పట్టించుకోకుండా కొన్ని ప్రైవేట్ యాజమాన్యాలు వ్యవహరిస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు స్పందించడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. వెంటనే విద్యాశాఖ అధికారులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించి వాస్తవాలను వెలికితీసి, నిబంధనలు ఉల్లంఘించిన పాఠశాల యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు, ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# పీఆర్సీ నివేదిక తెప్పించుకొని వెంటనే అమలు చేయాలి

- పాఠశాలలను కుదించాలనే ఆలోచనను విరమించుకోవాలి
- టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి డిఎస్.నాగేశ్వరరావు

ఏన్కూరు,జూలై 2(విజన్ ఆంధ్ర): ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు తెలంగాణ రెండవ పీఆర్సీ కోసం ఆత్రుతగా ఎదురుచూస్తున్నారని, 2023 జూలై నుంచి అమలు కావలసిన నూతన పిఆర్సీపై ప్రభుత్వం వెంటనే నివేదిక తెప్పించుకొని సంఘాలతో చర్చించి అమలు చేయాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి డిఎస్.నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టీఎస్ యుటిఎఫ్ సభ్యత్వ క్యాంపెయిన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంలో మూసివేసిన ప్రతి పాఠశాలను తెరిపిస్తామని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు పాఠశాలల సంఖ్యను కుదిస్తామనటం సమంజసం కాదని, వెంటనే ఆ ఆలోచనను విరమించుకోవాలన్నారు. హెల్త్ కార్డుల విధి విధానాలను రూపొందించి



వెంటనే అమలు చేయాలని, 2024 మార్చి నుంచి రిటైర్డ్ అయిన ఉద్యోగులు, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించాలన్నారు. పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని, నిత్యావసర ధరలు పెరుగుతున్నందున పెండింగ్ లో ఉన్న ఆరు డిఏలను వెంటనే విడుదల చేయాలన్నారు. హెల్త్ కార్డులపై వెంటనే వైద్యం అందించాలని కోరారు. గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న పండిట్స్, పీఈటీ పోస్టులను అప్ గ్రేడ్ చేస్తూ పదోన్నతి కల్పించాలన్నారు. మోడల్ స్కూల్స్, కేజీబీవీ, యుఆర్ఎస్ సిఆర్టిల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.రామ్ చంద్, మూడ్ పుల్లయ్య, ఉపాధ్యక్షురాలు వి.శ్రీదేవి, కోశాధికారి బి.నరసింహారావు, టీఎస్ యుటిఎఫ్ సీనియర్ నాయకులు రాఘవరావు, శంకర్రావు, మండల నాయకులు బి.రవికుమార్, జి.శైలజ, ఏ.కృష్ణ, బి.లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీఈ డిస్టిలరీ అక్రమ నిర్మాణాన్ని అడ్డుకోవాలి

- ఎమ్మార్వోకు సరాపల్లి గ్రామ పాలకవర్గం వినతిపత్రం

చౌటకూర్, జూలై 02 విజన్ ఆంధ్ర :- చౌటకూర్ మండలంలోని సరాపల్లి గ్రామ రైతులు, గ్రామస్తులకు పంట పొలాలకు వెళ్లే దారిని కబ్జా చేస్తూ ఎంపీఈ డిస్టిలరీ సంస్థ అక్రమంగా ప్రహరీ గోడ నిర్మాణం చేపడుతోందని ఆరోపిస్తూ తక్షణ చర్యలు తీసుకోవాలని సరాపల్లి గ్రామ పాలకవర్గం డిమాండ్ చేసింది. ఈ మేరకు గురువారం చౌటకూర్



ఎమ్మార్వో నామాల కిష్టయ్యకు సరాపల్లి ఉపసర్పంచ్ లక్ష్మీ ఆధ్వర్యంలో గ్రామస్తులు, రైతులు కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. వినతిపత్రంలో గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం, ఎంపీఈ డిస్టిలరీ సంస్థ పరిసర ప్రాంతాల రాజకీయ నాయకుల అండతో దశాబ్దాలుగా రైతులు, గ్రామస్తులు వినియోగిస్తున్న రహదారిని ఆక్రమిస్తూ ప్రహరీ గోడ నిర్మాణం చేపడుతోందని ఆరోపించారు. గతంలో ఈ నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ గ్రామస్తులు అభ్యంతరం వ్యక్తం చేసినప్పటికీ, పనులను నిలిపివేయకుండా యాజమాన్యం కొనసాగిస్తోందని పేర్కొన్నారు. అలాగే కంపెనీ ఏర్పాటైనప్పటి నుంచి పరిసర గ్రామాల ప్రజలు కాలుష్య సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇప్పుడు రైతుల రాకపోకలకు ఉపయోగపడే దారిని కూడా ఆక్రమించడం వల్ల మరిన్ని సమస్యలు తలెత్తుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అక్రమ ప్రహరీ గోడ నిర్మాణాన్ని రెవెన్యూ అధికారులు వెంటనే నిలిపివేసి, నిబంధనలు ఉల్లంఘిస్తున్న సంస్థపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, రైతులకు న్యాయం చేయాలని గ్రామస్తులు కోరారు. ఈ కార్యక్రమంలో సరాపల్లి ఉపసర్పంచ్ లక్ష్మీ, గ్రామ పాలకవర్గ సభ్యులు, రైతులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పడాల రాములుకు మరోసారి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్ష బాధ్యతలు

చేవెళ్ల, జూలై 02 (విజన్ ఆంధ్ర): పార్టీ నాపై ఉంచిన నమ్మకాన్ని ప్రజాసేవతో నిలబెట్టుకుంటాను అని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా రెండోసారి నియమితులైన పడాల రాంచంద్రయ్య (రాములు) అన్నారు. గురువారం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆయనను మరోసారి జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమించింది. పార్టీ అభివృద్ధికి, ప్రజలకు అందించిన సేవలను గుర్తించి ఈ బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ అధిష్ఠానానికి రాములు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యకర్తలతో కలిసి పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తానని పేర్కొన్నారు. నాయకులు, కార్యకర్తలు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ అభినందనలు తెలిపారు.

## ప్రజలకు ఇబ్బందులు లేకుండా సమస్యల పరిష్కారమే నా లక్ష్యం

**పైండ్ల మధుసూదన్ రెడ్డి**

- పుష్కరిణి ఆవరణలో గుంత పూడ్చివేత



చేవెళ్ల, జూలై 02 (విజన్ ఆంధ్ర): ప్రజలు ఇబ్బందులు పడకుండా అవసరమైన చోట వెంటనే చర్యలు తీసుకోవడం ప్రజాప్రతినిధిగా నా బాధ్యత అని చేవెళ్ల 11వ వార్డు కౌన్సిలర్ పైండ్ల మధుసూదన్ రెడ్డి అన్నారు. గురువారం చేవెళ్లలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి పుష్కరిణి (గుండం) ఆవరణలో ఏర్పడిన గుంతను ఆయన స్వంత నిధులతో పూడ్చివేయించారు. ఈ గుంత కారణంగా ప్రయాణికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని పనులు చేపట్టినట్లు తెలిపారు. ప్రజా అవసరాలకు ఎల్లప్పుడూ ప్రాధాన్యం ఇస్తూ అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగిస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. సమస్యను వెంటనే పరిష్కరించిన కౌన్సిలర్‌ను స్థానికులు అభినందించారు.

## మృత శునకాన్ని తొలగించి మానవత్వం చాటిన గన్‌మెన్ చంద్రశేఖర్



బెల్లంపల్లి, జూలై 2 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి పట్టణంలోని రైల్వే స్టేషన్ సమీప రహదారిపై వాహనం ఢీకొని మృతి చెందిన శునకం మృతదేహాన్ని ఎమ్మెల్యే గడ్డం వినోద్ గన్‌మెన్, ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ బత్తుల చంద్రశేఖర్ స్వయంగా రోడ్డు పక్కకు తొలగించి మానవత్వాన్ని చాటుకున్నారు. రోడ్డుపై పడి ఉన్న శునకం మృతదేహంపై ఇతర వాహనాలు వెళ్లి అది ఛిద్రమవుతుండటాన్ని గమనించిన చంద్రశేఖర్ వెంటనే స్పందించి మృతదేహాన్ని రహదారి పక్కకు చేర్చారు. మూగజీవి పట్ల కనికరం చూపిన చందును స్థానికులు అభినందించారు. గతంలోనూ ఇలాంటి ఘటనల్లో స్పందిస్తూ రోడ్లపై మృతి చెందిన జంతువుల మృతదేహాలను తొలగించి సేవాభావాన్ని చాటుకున్న చంద్రశేఖర్, మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్నారు.

## ఓటరు జాబితా సవరణకు ప్రజలు సహకరించాలి

బెల్లంపల్లి, జూలై 2 విజన్ ఆంధ్ర : ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా బెల్లంపల్లి పట్టణంలోని నెం.2 ఇంక్లైన్ బస్తీ బూత్ నంబర్–55 పరిధిలో గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. 6వ వార్డు కౌన్సిలర్ సల్ల కృష్ణవేణి, బీజేపీ పట్టణ అధ్యక్షురాలు ధార కళ్యాణి ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి ఓటర్లకు అవగాహన కల్పిస్తూ ఎన్యూమరేషన్ ఫారాలు నింపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటరు జాబితా సవరణ ప్రజాస్వామ్యానికి కీలకమని, అర్హులైన ప్రతి ఒక్కరూ తమ వివరాలను నమోదు చేసుకుని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఫారాలు నింపడంలో సందేహాలు ఉంటే సంబంధిత, బీఎల్వో, బీఎల్ఏ లను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి రాచర్ల సంతోష్, బీఎల్వో శశిరేఖ, బీఎల్ఏ--2 తోటపల్లి ఓంసాయి, ఎర్రోజు శ్రీనివాస్, గౌస్ బాబా, సంతోష్, గణేష్ పాల్గొన్నారు.

## మాణిక్యరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బీజవరం రాష్ట్ర నాయకులు డా. మల్గారి వైభవ్ రెడ్డి

చేవెళ్ల, జులై 02 (విజన్ ఆంధ్ర): మాణిక్యరెడ్డి ఆయురారోగ్యాలతో ప్రజాసేవను మరింత కాలం కొనసాగించాలని ఆకాంక్షిస్తున్నాం అని రాష్ట్ర బీజేవైఎం కార్యవర్గ సభ్యులు డా. మల్గారి వైభవ్ రెడ్డి అన్నారు. బుధవారం బీఎస్ఎన్ఎల్ బోర్డ్ మెంబర్, దేవుని ఎర్రవల్లి మాజీ సర్పంచ్ సామ మాణిక్యరెడ్డిని ఆయన జన్మదిన సందర్భంగా చేవెళ్లలో శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వైభవ్ రెడ్డి మాట్లాడుతూ... మాణిక్యరెడ్డి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో దీర్ఘాయుష్షు పొందాలని, ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు. అనంతరం మాణిక్యరెడ్డి మాట్లాడుతూ... తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వైభవ్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తూ.. ప్రజల ఆశయాలకు అనుగుణంగా సేవలను కొనసాగిస్తానని పేర్కొన్నారు.

## బుక్స్ లు అమ్ముతున్న వైనంపై విరుచుకుపడ్డ పిడిఎస్యు...



బోధన్, జులై02 (విజన్ ఆంధ్ర) : పిడిఎస్యు రాష్ట్ర నాయకులు గౌతం, కార్తీక్ తో పాటు ఇతర పార్టీ నాయకులు కలిసి బోధన్ పట్టణంలోని ఓ ప్రైవేటు పాఠశాలలో విక్రయాలు చేస్తున్న పుస్తకాల వైనంపై ఎంఈఓ నాగయ్య తో కలిసి పుస్తకాలను పట్టుకొని ఎంఈఓ కార్యాలయానికి తరలించారు. ప్రైవేటు పాఠశాలలో బుక్స్ లు విక్రయాలు చేసి విద్యార్థులకు అన్యాయం చేస్తే సహించేది లేదని పి డి ఎస్ యు నాయకులు అన్నారు. బోధన్ డివిజన్ తో పాటు పట్టణంలోని ప్రైవేటు పాఠశాలలో ప్రభుత్వ పాఠ్యపుస్తకాలు కానీ అదేవిధంగా నిబంధనకు విరుద్ధంగా పాఠ్యపుస్తకాలు విక్రయాలు చేస్తే సహించేది లేదని హెచ్చరికలు చేశారు.

## బిఎంఎస్ ఆటో యూనియన్ మండల కమిటీ ఎన్నిక
### -మండల ప్రెసిడెంట్ గా మద్దూకూరి అనిల్



వెంకటాపురం జూలై 02 (విజన్ ఆంధ్ర): బి ఎం ఎస్ ఆటో యూనియన్ వెంకటాపురం మండలం రిజిస్ట్రేషన్ కార్యక్రమం మండల కేంద్రము లో గురువారం ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి జాతీయ ప్రధాన కార్యదర్శి అల్లు రవిశంకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బిఎంఎస్ సీనియర్ నాయకులు, ములుగు జిల్లా మాజీ అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాసరావు ఈ కార్యక్రమంలో పాల్గొని బిఎంఎస్ ఆటో యూనియన్ సభ్యులకు దిశా నిర్దేశం చేశారు. బిఎంఎస్ ఆటో యూనియన్ మండల కమిటీని ప్రకటించారు. వెంకటాపురం మండల ప్రెసిడెంట్ మద్దుకూరి అనిల్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ గా డి కృష్ణ , సహాయ ప్రెసిడెంట్గా కే శ్రీను, డి మల్లేష్ , కార్యదర్శి గా జల్లిగంపల లక్ష్మి పతి,సహాయ కార్యదర్శులుగా వై చంటి, సిహెచ్ శివ, సిహెచ్ విష్ణు , ఆర్గనైజర్ సెక్రెటరీగా కే సత్యం, కార్యవర్గ సభ్యులుగా సత్యనారాయణ ,కొమ్మనాపల్లి రాజు, రాంబాబు వెంకటేష్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు .

# రాయితీపై పత్తి, కంది విత్తనాల పంపిణీ

### - సబ్సిడీ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలి
### - మండల వ్యవసాయ అధికారివేల్పుల పూజ



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర జూలై 2 : ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో హుస్నాబాద్ రైతు వేదికలో రైతులకు ప్రభుత్వం సబ్సిడీపై కంది, పత్తి విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి వేల్పుల పూజ,ప్రజాప్రతినిధులు, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం ఎంఏఓ మాట్లాడుతూ హుస్నాబాద్ మండల రైతులకు రాయితీపై కంది, పత్తి విత్తనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కంది విత్తనాల కిలో ధర రూ. 130 కాగా, ప్రభుత్వ సబ్సిడీతో రైతులు కేవలం రూ. 100 మాత్రమే చెల్లించి పొందవచ్చని పేర్కొన్నారు. అధిక సాంద్రత విధానంలో పత్తి సాగుకు అనువైన నూజివీడు సీడ్స్‌కు చెందిన 'అర్మిత' రకం విత్తనాలు అందుబాటులో ఉన్నాయన్నారు. అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగు చేయాలంటే ఎకరాకు ఆరు ప్యాకెట్ల విత్తనాలు అవసరమవుతాయని వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న నాణ్యమైన విత్తనాలను వినియోగించడం ద్వారా అధిక దిగుబడులు సాధించే అవకాశం ఉంటుందని రైతులకు సూచించారు. సబ్సిడీ విత్తనాలు కావాలనుకునే రైతులు తమ పట్టాదారు పాస్‌బుక్, ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతులతో సంబంధిత క్లస్టర్ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని ప్రతి రైతు సద్వినియోగం చేసుకుని శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ దండి లక్ష్మి, వైస్ చైర్‌పర్సన్ చిత్తారి పద్మ, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెన్న రాజు,వ్యవసాయ విస్తరణ అధికారులు జి. వెంకటశివరాం, కె. విజయ్, రైతులు గుర్రాల సంజీవరెడ్డి, గంగం సుధాకర్ రెడ్డి, ఓరుగంటి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కపాస్ కాంతితో పత్తి సాగుకు ప్రోత్సాహం

### రాయితీపై విత్తనాల పంపిణీ ప్రారంభం



బెల్లంపల్లి జూలై 2 విజన్ ఆంధ్ర : జాతీయ ఆహార భద్రత--పోషకాహార మిషన్ పరిధిలోని కపాస్ కాంతి పథకం కింద కాసిపేట మండలంలోని ముత్యంపల్లి రైతు వేదికలో గురువారం రాయితీపై పత్తి విత్తనాల పంపిణీ కార్యక్రమానికి బెల్లంపల్లి మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రత్నం సుకుమారి, ఆత్మ చైర్మన్ రౌతు సత్తయ్య, మండల వ్యవసాయ అధికారి చల్లా ప్రభాకర్ లు హాజరై రైతులకు పంపిణి చేసారు. మండలంలో అధిక సాంద్రత పత్తి సాగు కింద 443 ఎకరాలు, క్లోజర్ స్పేసింగ్ విధానంలో 185 ఎకరాలు, సమగ్ర పత్తి యాజమాన్యం (ఐసీఎం) కింద 53 ఎకరాల్లో క్లస్టర్ ప్రదర్శనలు చేపడుతున్నట్లు వ్యవసాయ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా అధిక సాంద్రత, క్లోజర్ స్పేసింగ్ పద్ధతుల వల్ల భూమి, పోషకాల వినియోగం మెరుగై అధిక దిగుబడులు సాధించే అవకాశాలు ఉన్నాయని రైతులకు వివరించారు.

కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు రత్నం ప్రదీప్, సర్పంచ్‌లు మడావి వెంకటేష్, నవందుల పుష్పలత, బానోతు రాణి, వ్యవసాయ విస్తరణ అధికారులు దీప్తి, సాగర్,నాయకులు, కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

# మాకు న్యాయం చేయండి - స్వరూప ప్రమోద్ దంపతుల వేడుకోలు

కారేపల్లి,జూలై 2(విజన్ ఆంధ్ర) : గత కొన్ని సంవత్సరాలుగా మా స్వాధీనంలో ఉన్న భూమిని సాగు చేసుకుంటూ ప్రస్తుతం పత్తి గింజలు వేసిన క్రమంలో కొందరు అర్ధరాత్రి చేను దున్ని నష్టం చేకూర్చారని తమకు న్యాయం చేయాలని బాధిత కుటుంబం తెలిపింది. సింగరేణి మండలం బస్వాపురం గ్రామానికి చెందిన ఈసం స్వరూప ప్రమోద్ దంపతులు గురువారం మాట్లాడుతూ.. ఈసాల పాపమ్మ (తండ్రి చుక్కయ్య) లు తనకు ఆరు సంవత్సరాల ప్రారంభంలోనే ఆమెకు పిల్లలు లేనందున తనను (స్వరూప) దత్తత తీసుకున్నారన్నారు. పాపమ్మ అనారోగ్య కారణాలతో 2023 వ సంవత్సరం చనిపోయినట్లు తెలిపారు. ఆమెకు సంబంధించిన 548/162/1 సర్వే నెంబర్ లో 3.36 కుంటలకు సంబంధించి భూమి పట్టాదారు పాసు పుస్తకం కలదన్నారు. ఆ భూమికి సంబంధించి కొన్ని సంవత్సరాలుగా మేమే సాగు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నామన్నారు. గత నెల జూన్ 28వ తేదీన అర్ధరాత్రి మేము సాగు చేసిన భూమిని గుర్తుతెలియని వ్యక్తులు ట్రాక్టర్ తో దున్ని పంటనష్టపరిచినట్టు తెలిపారు. ఈ విషయమై 29వ తేదీన పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా చేను వద్దకు వచ్చి పోలీసులు విచారణ చేపట్టారన్నారు. ఈ ఘటనకు బాధ్యులైన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయమై కారేపల్లి ఎస్సై బైరు గోపిని వివరణ కోరగా దీనికి సంబంధించి అందిన ఫిర్యాదుల మేరకు విచారణ చేపట్టి,బాధ్యులపై కేసు నమోదు చేస్తామని తెలిపారు.



# పవన్ కళ్యాణ్‌కు స్వాగతం పలికిన రాజారెడ్డి

తిరుపతి, జులై 2 : తిరుపతి జిల్లా పర్యటనకు విచ్చేసిన డిప్యూటీ సీఎం, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కు జనసేన పార్టీ తిరుపతి నగర అధ్యక్షులు రాజారెడ్డి ఘన స్వాగతం పలికారు. గురువారం రేణిగుంట విమానాశ్రయంలో పవన్ కళ్యాణ్ కు ఎమ్మెల్యే అరణి శ్రీనివాసులు,డాక్టర్ హరిప్రసాద్ తోపాటు స్థానిక జనసేన పార్టీ నేతలు స్వాగతం పలికారు. అనంతరం డిప్యూటీ సీఎం రైల్వే కోడూరు నియోజకవర్గ పరిధిలోని వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్గార్ అండ్ అజీవిక మిషన్ గ్రామీణ ప్రారంభోత్సవ కార్యక్రమానికి బయలుదేరి వెళ్లారు.



## బల్వంతాపూర్‌లో ఘనంగా ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ?

ప్రజా గొంతుక / మల్యాల జూలై 02: మల్యాల మండలం, బల్వంతాపూర్ గ్రామంలో జోగు అనిల్ నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి చొప్పదండి శాసనసభ్యులు, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మేడిపల్లి సత్యం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ?ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం రిబ్బన్ కట్ చేసి నూతన ఇందిరమ్మ ఇంటిని ఘనంగా ప్రారంభించారు. అనంతరం గృహ యజమాని జోగు అనిల్ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారికి నూతన వస్త్రాలను అందజేసి ఆశీర్వదించారు. పేదల సొంతింటి కలలను నిజం చేయడమే ఇందిరమ్మ రాజ్యం ముఖ్య ఉద్దేశమని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మల్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, సర్పంచులు దారం ఆదిరెడ్డి, తైదల కరుణ, ఇట్టిరెడ్డి శ్వేత అంజిరెడ్డి, అలాగే ముఖ్య నాయకులు నక్క అనిల్, దొమ్మటి మల్లయ్య మరియు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

## ఐసీడీఎస్ పీడీ శశికళ కు ఘన సన్మానం



అనంతపురం టౌన్ జూన్ 30 ( విజన్ ఆంధ్ర ): అనంతపురం జిల్లా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ శశికళ మంగళవారం పదవీవిరమణ చేసిన నేపథ్యంలో సిబ్బంది ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సీడీపీఓ లు, సూపర్ వైజర్లు మాట్లాడుతూ శశికళ సుదీర్ఘ కాలం పాటు సీడీపీఓ గా పనిచేసి మంచి గుర్తింపు తెచ్చుకొని పీడీ స్థాయి కి నేడు పదవి విరమణ చేయడం చాలా సంతోషంగా ఉదన్నారు. శశికళ కదిరి ఈస్ట్, వెస్ట్ ,కంబదురు, పెనుకొండ,తాడిపత్రి, రాయచోటి తదితర ప్రాంతాల్లో సీడీపీఓ గా పనిచేసారని గుర్తు?చేశారు. అనంతరం సిబ్బంది పూలమాలలు, శాలువాలతో సత్కరించి సంతోషంగా ఉండాలని ఆకాంక్షంచారు.

## రెగ్యులర్ ఎంపీడీవోని నియమించాలని కలెక్టర్‌కు వినతి



నల్లబెల్లి, జూలై 1(విజన్ ఆంధ్ర ):మండలానికి రెగ్యులర్ ఎంపీడీవోని నియమించాలని కోరుతూ తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి సామాజిక ఉద్యమ నేత బట్టు సాంబయ్య, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు దళిత రత్న అవార్డు గ్రహీత పరికిరత్నం మాదిగ గురువారం స్థానిక సబ్ పోస్ట్ ఆఫీస్ రిజిస్టర్ పోస్టు ద్వారా వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదకి వినతి పత్రం పంపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ……. నల్లబెల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి గత ఆరు నెలల నుండి ఎంపీడీవో పోస్టు ఖాళీగా ఉండడంతో నర్సంపేట ఎంపీడీవో శ్రీనివాసరావు ఇన్చార్జిగా ఉండడం వలన ఎంపీడీవో కార్యాలయమునకు వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు.అధికారులు అందుబాటులో ఉండకపోవడం వల్ల ప్రజలు తమ సమస్యలను తమ గోడును విన్నవించడానికి ఇబ్బందులు గురవుతున్నారన్నారు. తక్షణమే రెగ్యులర్ ఎంపీడీవోని నియమించి ప్రజల యొక్క కష్టాలలో భాగం పంచుకొని మండల ప్రజలను ఆదుకోవాలని పరిపాలనపరమైన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని వినతిలో పేర్కొన్నట్లు తెలిపారు . ఈ కార్యక్రమంలో బిహెచ్ పీఎస్ మండల నాయకులు ఈదునూరి విజయ్ కుమార్, కాలువ విజయవర్ధన్ రెడ్డి స్థానిక ఎస్ పి ఎం తదితరులు పాల్గొన్నారు.

# చదువుల గుడికి పునర్జన్మ

### వెలుమలపల్లి బడి పునఃప్రారంభం--

### పూర్వ విద్యార్థులు, ఎంఈఓ లక్ష్మణ్ బాబు ప్రత్యేక శ్రద్ధ



మల్హర్, జూలై 2 విజన్ ఆంధ్ర:ఒకప్పుడు విద్యార్థులతో కళకళలాడి.. కాలక్రమేణా పిల్లల సంఖ్య తగ్గి, శిథిలావస్థకు చేరి మూతబడిన ఆ చదువుల గుడికి మళ్లీ పూర్వవైభవం వచ్చింది. మల్హర్ రావు మండలంలోని వెలుమలపల్లి యూపీఎస్ ప్రభుత్వ పాఠశాల గురువారం స్థానికులు, అధికారుల సమక్షంలో ఘనంగా పునఃప్రారంభమైంది. తాము చదువుకున్న బడి మూతపడటాన్ని జీర్ణించుకోలేకపోయిన పూర్వ విద్యార్థులు.. దాన్ని ఎలాగైనా తెరిపించాలని గట్టి సంకల్పంతో నడుం బిగించారు.పూర్వ విద్యార్థుల ఆరాటాన్ని, పట్టుదలను గుర్తించిన మండల విద్యాధికారి (ఎంఈఓ) లక్ష్మణ్ బాబు ప్రత్యేక చొరవ చూపారు. గ్రామస్థులు, పూర్వ విద్యార్థుల భాగస్వామ్యంతో పిచ్చిమొక్కలతో నిండిపోయిన పాఠశాల ఆవరణను అద్దంలా శుభ్రం చేయించారు. బడి పునఃప్రారంభంపై జిల్లా విద్యాధికారి (డీఈఓ) రవీందర్ తక్షణమే సానుకూలంగా స్పందించారు. సాంకేతిక పరంగా (టెక్నికల్) అవసరమైన అన్ని అనుమతులను వేగంగా మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

**తొలిరోజే ఉపాధ్యాయుల నియామకం**

పాఠశాల తెరిచిన మొదటి రోజే విద్యార్థుల చదువులకు ఎలాంటి ఆటంకం కలగకుండా ఇద్దరు ఉపాధ్యాయులను విధుల్లోకి తీసుకువచ్చారు. రాబోయే రోజుల్లో బడిలో విద్యార్థుల సంఖ్య పెరిగితే, మరో ఇద్దరు టీచర్లను ఇక్కడికే ప్రమోట్ చేస్తామని విద్యాశాఖ అధికారులు భరోసా ఇచ్చారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం విద్యార్థులందరికీ ఉచితంగా పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్, నాణ్యమైన మధ్యాహ్న భోజనం సక్రమంగా అందుతాయని స్పష్టం చేశారు. ఈ పునఃప్రారంభోత్సవ వేడుకలో స్థానిక సర్పంచ్ బండి స్వామి, మాజీ సర్పంచ్ మల్కా మోహన్‌రావు, కాంప్లెక్స్ హెచ్ఎం తిరుపతి, ఏఎంఓ విజయ్‌పాల్ రెడ్డి, హెచ్ఎం గంగరాజు, సీఆర్పీలతో పాటు పాఠశాల పునరుద్ధరణలో కీలక పాత్ర పోషించిన పూర్వ విద్యార్థులు రాగం అనిల్, బూడిద సతీష్, సంతోష్, ప్రశాంత్ మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని సంతోషం వ్యక్తం చేశారు.

## హత్నూర సహకార సంఘం వారోత్సవాల్లో భాగంగా డ్రోన్ సేవలను ప్రారంభించిన జిల్లా కోపరేటివ్ అధికారి కిరణ



విజన్ ఆంధ్ర (హత్నూర,)మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ దుర్గారెడ్డి ఆధ్వర్యంలో జిల్లా సహకార వారోత్సవాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు ఆధునిక పద్ధతి ద్వారా వ్యవసాయం చేసి లాభాలు గడించాలని జిల్లా అధికారులు రైతులకు అవగాహన కల్పించారు అలాగే ఈ కార్యక్రమంలో డ్రోన్ వినియోగం గురించి వివరించారు. డ్రోన్ల ద్వారా రైతులు వివిధ రకాల పంటలకు క్రిమి సంహారక మందులను పిచికారి చేయవచ్చని డ్రోన్ మందులను పంటలపై పిచికారి చేయడం సులభతరం అవుతుందని రైతు శ్రమ తగ్గుతుందని అన్నారు. రైతులు ఫీూ లలో సభ్యత్వం పొంది మార్కెటింగ్. నాణ్యమైన వ్యవసాయ ఇన్ పుట్ల సరఫరా ఆర్థిక సహాయం శిక్షణ మరియు సమాచాభివృద్ధి వంటి ప్రయోజనాలను పొందవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సంబంధిత వివిధ శాఖల జిల్లా అధికారులు మండలాధికారులు వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్ కాంగ్రెస్‌కు కొత్త ఊపు.. 24 డివిజన్ అధ్యక్షులకు బాధ్యతలు

**-టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు నియామకాలు**

**-డీసీసీ అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్ సహకారంతో ప్రక్రియ పూర్తి**

**-నూతన అధ్యక్షులకు శుభాకాంక్షలు తెలిపిన ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి**

**-పార్టీ ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టాలని పిలుపు**

**-క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ సిద్ధాంతాలు, సేవా కార్యక్రమాల విస్తరణకు సూచన**




కుత్బుల్లాపూర్, జులై 2 (విజన్ ఆంధ్ర) :టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు, డీసీసీ అధ్యక్షులు వజ్రేష్ యాదవ్ సహకారంతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 24 డివిజన్లకు నూతన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులను నియమించారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి నూతనంగా బాధ్యతలు చేపట్టిన అధ్యక్షులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అధ్యక్ష పదవి అనేది కేవలం ఒక హోదా మాత్రమే కాదని, పార్టీ నాయకత్వం మీపై ఉంచిన విశ్వాసానికి ప్రతీక అని పేర్కొన్నారు. ఆ విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ ప్రతి డివిజన్ అధ్యక్షుడు ప్రజలకు మరింత చేరువ కావాలని, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, సంక్షేమ విధానాలు, సేవా కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. ప్రతి డివిజన్‌లో పార్టీ సంస్థాగతంగా మరింత బలోపేతం కావడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పార్టీని ముందుకు నడిపించాలని ఆకాంక్షించారు. నూతన నాయకత్వంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతమై ప్రజల విశ్వాసాన్ని చూరగొంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన డివిజన్ అధ్యక్షులందరికీ మరోసారి అభినందనలు తెలియజేస్తూ, పార్టీ అభివృద్ధి కోసం సమష్టిగా కృషి చేయాలని కొలన్ హన్మంత్ రెడ్డి పిలుపునిచ్చారు.



## పాఠశాల ఆవరణలో మొక్కలు నాటిన సర్పంచ్ స్వాతి రాథోడ్

గాదిగూడ, జులై 02(విజన్ ఆంధ్ర): మండలంలోని కొలమా గ్రామపంచాయతీ పరిధిలోని తోయగూడ గ్రామంలో టిడబుల్యూపిఎస్ పాఠశాల ఆవరణలో గురువారం సర్పంచ్ స్వాతి జగనాథ్ రాథోడ్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మొక్కలను నాటడమే కాకుండా సంరక్షించే బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు స్వప్న విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్నికల హామీని ఆచరణలో చూపిన కౌన్సిలర్

చేవెళ్ల,జులై 02 (విజన్ ఆంధ్ర): చేవెళ్ల మున్సిపాలిటీ 15వ వార్డు ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు కౌన్సిలర్, మాజీ సర్పంచ్ బండారి శైలజ ఆగిరెడ్డి బుధవారం మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతావెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో వడ్ల అరుణపూర్ణాదేవి, నర్సింలు చారి కుమార్తె వివాహానికి రూ.25 వేల ఆర్థిక సాయాన్ని వారి నివాసంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... మా వార్డులోని ప్రతి ఆడబిడ్డ వివాహానికి తన వంతు సహాయం అందించడం ఆనందంగా ఉందని, ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడమే తన లక్ష్యమని తెలిపారు. ప్రజల విశ్వాసానికి కట్టుబడి ఎన్నికల హామీలను దశలవారీగా అమలు చేస్తూ, ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు.



# రిజిస్ట్రేషన్లలో గందరగోళం

రిజిస్ట్రేషన్ ప్రక్రియకు చట్టబద్ధమైన బాధ్యత. పత్రాల పరిశీలన, పక్షాల గుర్తింపు, స్టాంప్ డ్యూటీ నిర్ధారణ వంటి కీలకమైన బాధ్యతలను నిర్వహించే అధికారం చట్టం కేవలం సబ్ రిజిస్ట్రార్లకు మాత్రమే కల్పించింది. కానీ, ఉమ్మడి వరంగల్ జిల్లాలోని అనేక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రెగ్యులర్ అధికారులు లేకపోవడంతో, జూనియర్ అసిస్టెంట్లతో రిజిస్ట్రేషన్లు చేయిస్తున్నారు. గతంలో ఓ భూ వివాదానికి సంబంధించిన కేసులో జూనియర్ అసిస్టెంట్ చేసిన రిజిస్ట్రేషన్ చట్టబద్ధతను న్యాయస్థానం ప్రశ్నించినప్పటికీ, ఉన్నతాధికారులు మాత్రం అదే విధానాన్ని కొనసాగిస్తుండటం ఆశ్చర్యం కలిగిస్తోంది. ఒకవేళ భవిష్యత్తులో ఈ పత్రాలు కోర్టుకు చేరితే, ఆ రిజిస్ట్రేషన్లు రద్దయ్యే ప్రమాదం ఉందని, తద్వారా లక్షలాది రూపాయల విలువైన ఆస్తుల చట్టబద్ధత ప్రశ్నార్థకంగా మారుతుందని న్యాయ నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**సిబ్బంది కొరత.. నిత్యం నరకం**

ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని అనేక కార్యాలయాల్లో సబ్ రిజిస్ట్రార్, సీనియర్ అసిస్టెంట్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. దీనివల్ల ప్రజలు గంటల తరబడి కార్యాలయాల ఎదుట వేచి చూడాల్సిన దుస్థితి ఏర్పడింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో రెండేళ్ల క్రితం ప్రారంభించిన కార్యాలయం, నేటికీ పూర్తిస్థాయి సిబ్బంది లేక ఒక జూనియర్ అసిస్టెంట్‌తోనే నెట్టుకొస్తోంది. పరిపాలనా అవసరాల దృష్ట్యా జిల్లా స్థాయి అధికారులు (ప్రొసీడింగ్స్) ఇచ్చి పనులు చేయిస్తున్నామని చెబుతున్నా, ఆ ప్రొసీడింగ్స్‌కు చట్టబద్ధమైన బలం ఎంత అనే దానిపై ఎవరికీ స్పష్టత లేదు. పై అధికారుల ఆదేశాలు అమలు చేయకపోతే చర్యలు తీసుకుంటారని, చేస్తే భవిష్యత్తులో చట్టపరమైన ఇబ్బందులు వస్తాయని జూనియర్ అసిస్టెంట్లు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. ప్రమోషన్లు లేక, అదనపు బాధ్యతలు మోస్తూ, పైగా చట్టపరమైన చిక్కుల మధ్య వారు నలిగిపోతున్నారు. ఎన్నో ఏళ్లుగా సేవ చేస్తున్నా ప్రమోషన్లు ఇవ్వకపోవడం పట్ల వారు తీవ్ర అసహనంతో ఉన్నారు.

**కొత్త డీఆర్ ముందున్న సవాళ్లు**

వరంగల్ జిల్లా రిజిస్ట్రార్‌గా బాధ్యతలు చేపట్టనున్న కొత్త అధికారి ముందు అనేక సమస్యలు కొండలా పేరుకుపోయాయి. ఖాళీ పోస్టుల భర్తీ, జూనియర్ అసిస్టెంట్లతో రిజిస్ట్రేషన్ల వ్యవహారంపై చట్టపరమైన స్పష్టత, పెండింగ్ ప్రమోషన్ల పరిష్కారం వంటి అంశాలపై కొత్త డీఆర్ ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారనేది ఆసక్తికరంగా మారింది. ప్రభుత్వ ఖజానాను నింపుతున్న ఈ శాఖ పట్ల ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి, ఖాళీలను భర్తీ చేయాలని, చట్టపరమైన చిక్కులు రాకుండా పరిపాలనా సంస్కరణలు చేపట్టాలని ప్రజలు, ఉద్యోగులు కోరుతున్నారు. లేనిపక్షంలో, ఈ పరిపాలనా లోపం భవిష్యత్తులో వేలాది ఆస్తుల యజమానులకు శాపంగా మారే అవకాశం ఉంది.

## రైతులు కొత్త సాగు విధానాలు అవలంబించాలి: ఏడీఏ రాజా నరేందర్

బెల్లంపల్లి జూలై 2 విజన్ ఆంధ్ర : అధిక దిగుబడులే లక్ష్యంగా రైతులు నూతన పత్తి సాగు విధానాలను అవలంబించాలని ఏడీఏ రాజా నరేందర్ సూచించారు.
జాతీయ ఆహార భద్రత, పోషణ మిషన్ (ఎన్ఎఫ్ఎస్ఎం)లో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఉచిత పత్తి విత్తనాల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వానాకాలం--2026 నుంచి మంచిర్యాల జిల్లాలో అమలు చేస్తున్న ఈ పథకం కింద సుమారు 30 మంది రైతులకు రెండున్నర ఎకరాల సాగుకు సరిపడా ఉచిత పత్తి విత్తన ప్యాకెట్లను పంపిణీ చేశారు. కన్నాల సర్పంచ్ నేతరి మల్లమ్మ బెల్లంపల్లి సహకార సంఘం చైర్మన్ సిద్ధ స్వామి, ఏడీఏ రాజా నరేందర్ కలిసి రైతులకు విత్తనాలను అందజేశారు. ఈ సందర్భంగా రాజా నరేందర్ మాట్లాడుతూ, అధిక సాంద్రత పత్తి సాగు విధానాన్ని రైతులు తప్పనిసరిగా అనుసరించాలని సూచించారు. శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేపడితే అధిక దిగుబడులతో పాటు రైతుల ఆదాయం పెరుగుతుందని



తెలిపారు. వ్యవసాయ అధికారి ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ, ఆధునిక సాగు పద్ధతులను అమలు చేస్తే తక్కువ కాలంలోనే మెరుగైన దిగుబడులు పొందవచ్చని చెప్పారు. సహకార సంఘం చైర్మన్ సిద్ధ స్వామి మాట్లాడుతూ, రైతుల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ఉచితంగా పత్తి విత్తనాలను అందిస్తోందని, ప్రతి రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంకుశం, చంద్రబెల్లి, పెరికపల్లి గ్రామాల సర్పంచ్‌లు, సీహెచ్ తిరుపతి, ఏఈఓ గౌసియా బేగం, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# కూకట్ పల్లిలో శ్రీ వారాహి, రాజశ్యామల, దశమహావిద్య దేవతల విగ్రహ ప్రతిష్ఠ

కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) జులై 02: కూకట్‌పల్లి శాంతినగర్‌లోని కుర్తాళ శ్రీ సిద్ధేశ్వర పీఠం విభాగానికి చెందిన శ్రీ లలితా కామేశ్వరి దివ్యక్షేత్రం గురువారం భక్తజన సందోహంతో కళకళలాడింది. ఆలయంలో శ్రీ వారాహి, శ్రీ రాజశ్యామల, దశమహావిద్య దేవతల విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించగా, ప్రత్యంగిరా హోమం వేదఘోషలు, మంత్రోచ్చారణల మధ్య అంగరంగ వైభవంగా జరిగింది. ఈ మహోత్సవాలకు నగరంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి వేలాదిగా తరలివచ్చిన భక్తులు పాల్గొని అమ్మవారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.
మహాస్వామి సిద్ధేశ్వరానంద భారతి స్వామివారి ఆశీస్సులతో, పీఠం ఉత్తరాధికారి శ్రీ దత్తేశ్వరానంద భారతి స్వామివారి కర కమలాలచే విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం అత్యంత శోభాయమానంగా జరిగింది. ఈ యొక్క ప్రతిష్ఠాపన కార్యక్రమంలో కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన ప్రత్యంగిరా హోమం, చండీ పారాయణం, విశేష పూజలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఆలయ ప్రాంగణమంతా ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోగా, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక హారతులు సమర్పించి అమ్మవారి ఆశీస్సులు పొందారు.
ఈ సందర్భంగా ఆలయ కార్యదర్శి మునిపల్లె శ్రీనివాస్ మాట్లాడుతూ, గత ఐదు రోజులుగా నిర్వహిస్తున్న విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు భక్తుల విశేష ఆదరణతో విజయవంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు. వేలాది మంది భక్తులు వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసి యాగాలు, హోమాలు, పూజల్లో పాల్గొంటూ అమ్మవారి కృపకు పాత్రులు అవుతున్నారని చెప్పారు. ప్రత్యంగిరా హోమం ముగిసిన వెంటనే భక్తులకు దర్శనం కల్పించి, అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీ లలితా కామేశ్వరి దివ్యక్షేత్రాన్ని రాష్ట్రంలోనే ప్రముఖ శక్తి క్షేత్రంగా తీర్చిదిద్దేందుకు పీఠం ఆధ్వర్యంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని మునిపల్లె శ్రీనివాస్ వెల్లడించారు. హైదరాబాద్‌తో పాటు పరిసర ప్రాంతాల ప్రజలందరూ ఆలయానికి విచ్చేసి శ్రీ వారాహి, శ్రీ రాజశ్యామల, దశమహావిద్య దేవతల దర్శనం చేసుకుని అమ్మవారి అనుగ్రహం పొందాలని మునిపల్లె శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీఠం ప్రతినిధులు, వేదపండితులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఐదు రోజుల పాటు కొనసాగిన ఈ మహోత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య విజయవంతంగా ముగియడంతో శాంతినగర్ ప్రాంతం ఆధ్యాత్మిక శోభతో కళకళలాడింది.



**కాంగ్రెస్ హామీలన్నీ బూటకమేనన్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్**

**పేరు మార్పులతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న ప్రభుత్వం**

**రైతు రుణమాఫీ, రైతు భరోసా అమలులో కాంగ్రెస్ విఫలం**

**యూరియా, ధాన్యం కొనుగోళ్లలో రైతాంగం తీవ్ర ఇబ్బందులు**

**రైతు బీమా అందరికీ అమలు చేయకపోతే పోరాటం తప్పదు: బీఆర్ఎస్**

# ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించిన సర్పంచ్ ఎ.రవి కుమార్



అందోల్ /మెదక్ జూలై 02(విజన్ ఆంధ్ర ):రేగోడ్ మండలంలోని సిందోల్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు పథకంలో భాగంగా మంత్రి దామోదర రాజనర్సింహా ఆదేశాలతో గ్రామానికి చెందిన తెనుగు పండరి నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటిని గ్రామ సర్పంచ్ ఎ.రవికుమార్ రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంబించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతు ప్రతి పేదవాడికి సొంత ఇల్లు అనేది ఒక కల దాన్ని మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో మంత్రి దామోదర రాజనర్సింహా సహకారంతో ఇల్లులేని వారికీ ఇల్లు అందేవిదంగా చేస్తామని అన్నారు. ఈ సందర్బంగా లబ్ధిదారులు ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ప్రజా ప్రభుత్వంనికి, గ్రామ సర్పంచ్ రవి కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్ రెడ్డి, డిషప్ నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ఎర్రబోడు బోర్ మోటార్‌కు మరమ్మతులు

**- నీటి సమస్యను తీర్చిన సర్పంచ్,ఉప సర్పంచ్**

కారేపల్లి,జూలై 2(విజన్ ఆంధ్ర) : కారేపల్లి మండలం ఎర్రబోడు గ్రామపంచాయతీ లోని బోర్ మోటార్ కు సర్పంచ్ ఈసాల అలివేలు మంగ,ఉప సర్పంచ్ కడియాల రమాదేవిలు గురువారం మరమ్మతులు చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో వాటర్ ట్యాంక్ వద్ద ఉన్న బోరు మోటర్ మూడు రోజుల క్రితం చెడిపోవడంతో గ్రామపంచాయతీ ప్రజలు నీటికి ఇబ్బంది పడుతున్నారని,వారు నీటికి ఇబ్బంది పడకుండా ఉండడం కోసం బోర్ ను రిపేర్ చేయించామన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ మాజీ చైర్మన్ నాగేశ్వరరావు,కిసాన్ కేత్ మండల అధ్యక్షుడు కడియాల సుధాకర్, గ్రామపంచాయతీ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# మహేష్ కుమార్ గౌడ్ ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చెయ్యాలి

**- ఆర్మూరు లో పోటీ చేయాలి**
**- ఈరవత్రి అనిల్ కి ఇదే చివరి హెచ్చరిక**
**- రాజకీయం కాదు అభివృద్ధిలో పోటీపడాలి**
**- మీడియా సమావేశంలో పైడి రాకేశ్ రెడ్డి ఆగ్రహం**



నిజామాబాద్ జులై 02 (విజన్ ఆంధ్ర ) నిజామాబాద్ జిల్లాలో స్నేహపూర్వక రాజకీయం చేయాలని ఉద్దేశంతో అన్ని పార్టీల నాయకులతో మంచి సంబంధాలు కొనసాగించాలని ఉద్దేశంతో రాజకీయం చేయడం జరిగింది కానీ ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, ఈరవత్రి అనిల్, వ్యక్తిగత దూషణలు తనకు ఆగ్రహం కల్పించాయని దమ్ముంటే పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయాలని ఎమ్మెల్యే పదవికి తాను రాజీనామా చేసి ఉప ఎన్నికల్లో పోటీ చేద్దామని ఎవరు గెలుస్తారో చూసుకొని ఓడిన వారు శాశ్వత రాజకీయ సన్యాసం తీసుకోవాలని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, జిల్లా మీడియా సమావేశంలో సవాల్ విసిరారు, జిల్లాలో అభివృద్ధి శూన్యమని కేవలం రాజకీయ పదవుల కోసం మాత్రమే కాంగ్రెస్ నాయకులు పోటీ పడుతున్నారని ఎమ్మెల్సీ పదవి కానీ పిసిసి అధ్యక్షుడు గాని ఎలా వచ్చిందో లాభయింగ్ ఎలా చేశావు ప్రజలందరికీ తెలుసని ప్రత్యక్ష ఎన్నికల్లో ఒక్కసారి కూడా గెలవని మహేష్ కుమార్ గౌడ్ తన గురించి మాట్లాడడం హాస్యాస్పదమని , సీఎం రేవంత్ రెడ్డి, తో కలిసి జిల్లా అన్యాయం చేస్తున్న మహేష్ కుమార్ గౌడ్, కి అతి త్వరలో ప్రజలు బుద్ధి చెప్తారని కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం మహబూబ్నగర్, ఖమ్మం, నల్గొండ జిల్లాలకు మాత్రమే నిధులు ఇస్తుందని ఎక్కడ కూడా మిగతా జిల్లాలకు నిధులు ఇచ్చిన పాపాన పోలేదు నెలకు ఒకసారి ఢిల్లీకి సూట్ కేసులు మోస్తూ రేవంత్ రెడ్డి, మహేష్ కుమార్ గౌడ్, పదవులు కాపాడుకుంటున్నారని ఇప్పటివరకు 210 లేఖలు రాసిన నిధులు మాత్రం మంజూరు చేయకుండా కాలయాపన చేస్తున్నారని దమ్ముంటే జిల్లా అభివృద్ధికి నిధులు తెచ్చి రాజకీయ చతురత చూపాలి , ఈరవత్రి అనిల్, భూమికి మూడు అడుగులు మాత్రమే ఉన్నాడని తనను నరుకుతా అని వ్యక్తిగత దూషణలు చేసిన అనిల్, కి చివరిసారి హెచ్చరిస్తున్న తనపై విమర్శలు చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని దమ్ముంటే ప్రత్యక్ష రాజకీయాల్లో కొట్లాడాలని ఆర్మీలో పోటీ చేయాలనుకుంటే పోటిలో నిలిచి పోరాడాలి మాత్రం ఇలా దిగజారు రాజకీయం చేయడం రాజకీయ విలువలను వ్యక్తుల స్థాయిని తగ్గిస్తుందని ప్రత్యక్ష చర్చకు ఎప్పుడైనా సిద్ధమని దమ్ముంటే రావాలని లేదా దమ్ముంటే రాజీనామా చేసి పోటీలో నిలుస్తానని సెమీఫైనల్ ఎన్నికగా రాబోయే రాబోయే బిజెపి ప్రభుత్వానికి సూచిక అని అన్నారు ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నూతల శ్రీనివాస్, నిజామాబాద్ జిల్లా ఫ్లోర్లీడర్ ప్రమోద్, నాగుల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు

# ఎండీ మొయిజ్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న బండి రమేష్



మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జూలై 2 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): తెలంగాణ కమ్మ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్, టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎండీ మొయిజ్ జన్మదిన వేడుకల్లో పాల్గొని శాలువా తో ఘనంగా సత్కరించి, కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్బంగా మొయిజ్ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండి, ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధిస్తూ ముందుకు సాగాలని బండి రమేష్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎం సి, చైర్మన్ పుష్పా రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు లక్ష్మయ్య , కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొని ఎండీ మొయిజ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# సవాల్ విసిరి తోక ముడిచిన జూపల్లి...

**- సవాల్ విసిరి, చర్చకు రమ్మని పిలిచి చివరికి పోలీసులతో అడ్డుకోవడం ఎందుకు...!!??**
**- విద్యాశాఖలో స్కామే జరగకపోతే మీ అప్పుల లెక్కలు తప్పు కాకపోతే చర్చకు రావడానికి భయం ఎందుకు..?**



బిఆర్ఎస్ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ ఢ మాజీ మంత్రివర్యులు సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు అరెస్టు పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన ఇల్లందు మాజీ ఎమ్మెల్యే ఢ నియోజకవర్గ ఇంఛార్జ్ బానోత్.హరిప్రియ నాయక్..

తెలంగాణ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అప్పుల భారం పై చర్చకు రావాలంటే మంత్రి జూపల్లి కృష్ణారావు విసిరిన సవాలును స్వీకరించిన బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీఆర్ మరియు బిఆర్ఎస్ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు తెలంగాణ భవన్ లో మంత్రి జూపల్లి కృష్ణారావు తో చర్చ నిమిత్తం కుర్చీని మరియు సన్మానించడానికి శాలువాని సిద్ధంగా చేసి ఎదురుచూస్తూ ఉండగా చివరి నిమిషంలో మంత్రి జూపల్లి కృష్ణారావు తాను చర్చలకి గన్ పార్కు వద్ద సిద్ధంగా ఉన్నానంటూ ప్రకటించగా సరే అక్కడికి హరీష్ రావుని తెలంగాణ పోలీసులు టార్గెట్ చేస్తూ తోపులాటల మధ్య టీఆర్ఎస్ శ్రేణులను ముందుకు కదలనివ్వకుండా తెలంగాణ భవన్ వెలుపల భారీగా పోలీసులు మోహరించి మాజీ మంత్రివర్యులు హరీష్ రావు అరెస్టు చేయడం పట్ల ఇల్లందు మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి బానోత్.హరిప్రియ నాయక్ తీవ్ర అగ్రహం వ్యక్తం చేశారు.

పోలీసుల వైఖరిని కాంగ్రెస్ ప్రభుత్వ తీరుని ఖండిస్తూ మాజీ శాసనసభ్యులు హరిప్రియ నాయక్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం గద్దనెక్కినప్పటి నుండి కూడా పోలీసులతో ప్రభుత్వాన్ని నడిపిస్తుంది తప్ప మంత్రులతోని ఎమ్మెల్యేలతోని కాదు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. సోషల్ మీడియా పోస్టులు పెట్టిన దగ్గర నుండి ప్రభుత్వాన్ని ప్రశ్నించిన రాష్ట్ర సమితి పార్టీ శ్రేణుల మీద మరియు భారత రాష్ట్ర సమితి సీనియర్ నాయకుల మీద పోలీసులతో దాడి చేయించడం, అక్రమ అరెస్టులు చేయించడం కాంగ్రెస్ పార్టీ ఒక సంప్రదాయంగా అలవాటు చేసుకుంది అని దుయ్యబట్టారు. ఒకవైపు చర్చలకు సిద్ధంగా ఉన్నాను మీరు సిద్ధమా..,!!?? అని సవాలు వేసిన మంత్రి జూపల్లి కృష్ణారావు చివరి నిమిషంలో మాట మార్చి గన్ పార్కులోని అమరవీరుల స్తూపం వద్దకు చేరుకోవాలని తెలియజేయగానే అక్కడికి బయలుదేరిన మాజీ మంత్రివర్యులుఢ సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావుని మరియు భారత రాష్ట్ర సమితి నాయకులను చర్చకు రాకుండా పోలీసులతో అరెస్టులు చేయించి పోలీసుల చాటున దాక్కున్న కాంగ్రెస్ పార్టీ నాయకులను చూస్తే మీరు ఏ అవినీతి చేయనప్పుడు చర్చకు వస్తున్న మాజీ మంత్రి హరీష్ రావు గారిని బిఆర్ఎస్ నాయకులను ఎందుకు పోలీసులతో అక్రమంగా అరెస్టు చేపిస్తున్నారు..!?? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అవినీతిని ఎండగట్టడానికి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాజీ మంత్రివర్యులు హరీష్ రావు చర్చలకు వస్తే చేతకాని చేవలేని దద్దమ్మ లెక్క కాంగ్రెస్ పార్టీ నాయకుల వ్యవహరిస్తున్న తీరు వారి అవినీతికి నిదర్శనమని అన్నారు. చర్చలకు సిద్ధమంటూ ఎమ్మెల్యే హరీష్ రావు ఫోన్ చేసినా కూడా ముగ్గురు మంత్రులు కనీసం ఫోన్ లిఫ్ట్ చేయకుండా, పిరికిపందల చర్యలకు పాల్పడుతూ చర్చలు జరగకుండా పోలీసులను ఉసగొలిపి మాజీ మంత్రివర్యులుఢ ఎమ్మెల్యే హరీష్ రావు ని అరెస్టు చేయడం కాంగ్రెస్ పార్టీ పిరికితనానికి నిదర్శనమని అన్నారు. విద్యాశాఖలో స్కామే జరగకపోతే మీ అప్పుల లెక్కలు తప్పు కాకపోతే చర్చకు రావడానికి భయం ఎందుకు.!?అని ప్రశ్నించారు.. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే మా భారత రాష్ట్ర సమితి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో మరియు డిప్యూటీ ఫ్లోర్ లీడర్ ఢమాజీ మంత్రివర్యులు సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు అన్న తో దమ్ముంటే చర్చలకు సిద్ధం కావాలని హెచ్చరిస్తూ, ప్రజలు అన్ని నిశితంగా గమనిస్తున్నారని రాబోయే కాలంలో కచ్చితంగా బుద్ధి చెప్పు తీరుతారని హెచ్చరించారు. బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను నాయకులను పోలీసులను పెట్టి నిలువరించాలని చూస్తే ప్రజల ముందు నిజాలు బయటపెట్టే వరకు మా పోరాటం ఆగదు అని హెచ్చరించారు.

# బీజేపీ నాయకులకు యువమోర్చా శుభాకాంక్షలు







**-రాంచందర్ రావును మర్యాదపూర్వకంగా కలిసిన బీజేవైఎం నేతలు**
**-నూతన బాధ్యతలు చేపట్టిన శేఖర్ యాదవ్, రాష్ట్ర మీడియా కన్వీనర్‌కు అభినందనలు**
**-పార్టీ బలోపేతానికి సమష్టిగా కృషి చేయాలని ఆకాంక్ష**
**-పాల్గొన్న రాష్ట్ర, జిల్లా స్థాయి యువమోర్చా నాయకులు**

కుత్బుల్లాపూర్, జూలై 2: భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా విజయవంతంగా ఒక సంవత్సరం పదవీకాలాన్ని పూర్తి చేసుకున్న రాంచందర్ రావును బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు గణేష్ కుండే నేతృత్వంలో బీజేవైఎం రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ నాగదీప్ గౌడ్, నాయకులు రావుల పృథ్వీ, కార్తీక్ యాదవ్‌తో పాటు రాష్ట్ర, జిల్లా స్థాయి యువమోర్చా నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందించి పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా ఆయన నాయకత్వం విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు. అనంతరం భారతీయ జనతా పార్టీ మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా (అర్బన్) ఓబీసీ మోర్చా అధ్యక్షుడిగా నూతనంగా నియమితులైన శ్రీ శేఖర్ యాదవ్‌ను, అలాగే బీజేవైఎం రాష్ట్ర మీడియా కన్వీనర్‌గా నూతన బాధ్యతలు స్వీకరించిన నాయకుడిని మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. వారికి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి సమర్థవంతమైన నాయకత్వంలో జిల్లాతో పాటు రాష్ట్రవ్యాప్తంగా పార్టీ మరింత బలోపేతం కావడంతో పాటు యువతను ప్రజా సేవా కార్యక్రమాల్లో మరింత చైతన్యవంతం చేస్తూ విజయవంతమైన కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర, జిల్లా స్థాయి ముఖ్య నాయకులు పాల్గొని నూతన బాధ్యతలు చేపట్టిన నాయకులకు తమ మద్దతు తెలిపారు.

## జర్నలిస్ట్ కె.వి. ర్ ను వెంటనే విడుదల చేయాలి - టి జె ఏ సి డిమాండ్



మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జులై 2 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): హైదరాబాద్‌లో డిజిటల్ మీడియా జర్నలిస్ట్ యూనియన్ డి ఎం జే యు, జర్నలిస్ట్ కె.వి.ఆర్, నివాసంలోకి ఏపీ పోలీసులు చొరబడి వ్యవహరించిన తీరు చట్టవిరుద్ధమని, ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ టీ జె ఏ సి,తీవ్రంగా ఖండిస్తోంది. యూనిఫాం, మహిళా పోలీసులు లేకుండా ఇంట్లోకి ప్రవేశించడం, కుటుంబ సభ్యులతో దురుసుగా ప్రవర్తించడం మానవ హక్కుల ఉల్లంఘనే. తెలంగాణ జర్నలిస్టులను లక్ష్యంగా చేసుకుని అక్రమ కేసులు నమోదు చేయడం, అర్ధరాత్రి అరెస్టులకు పాల్పడటం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరం. స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వకుండా, చట్టబద్ధ ప్రక్రియను పాటించకుండా ఏపీ పోలీసులు వ్యవహరించడం తీవ్ర తీవ్ర ఆందోళన గురిచేస్తుంది,తెలంగాణ ప్రభుత్వం వెంటనే స్పందించి రాష్ట్ర గౌరవాన్ని కాపాడి. జర్నలిస్ట్ కె.వి. ర్ ను వెంటనే బేషరతుగా విడుదల చేయాలని, ఈ ఘటనకు బాధ్యులైన పోలీసులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని టి జే ఏ సి,డిమాండ్ చేస్తోంది. అలాగే పత్రికా స్వేచ్ఛను, జర్నలిస్టుల భద్రతను ప్రభుత్వం హామీ ఇవ్వాలి.

# స్పీడ్ పోస్ట్ ద్వారా దేశవ్యాప్తంగా గంజాయి సరఫరా

పోస్టల్, కొరియర్ సేవల ద్వారా దేశవ్యాప్తంగా నిషేధిత గంజాయి విక్రయిస్తున్న అంతర్రాష్ట్ర ముఠా గుట్టును హైదరాబాద్ నార్కొటిక్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్(హెచ్-న్యూ) రట్టు చేసింది. జార్ఖండ్ కేంద్రంగా ఈ అక్రమ రవాణా నెట్‌వర్క్‌ను సాగిస్తోన్న సూత్రధారుడిని అరెస్ట్ చేసింది.

ముఠా సభ్యుల వివరాలు:

అరెస్ట్ అయిన నిందితుడు

సత్యం మిశ్రా; తాంబగుడియా గ్రామం, నిమ్రియాఘాట్ మండలం, గిరిడీ జిల్లా, జార్ఖండ్ – మాజీ పెయింటర్, లారీ డ్రైవర్.

పరారీలో ఉన్న నిందితులు:

శుభమ్ మిశ్రా అలియాస్ శుభమ్ దాదా అలియాస్ భయ్యా22 సత్యం మిశ్రా సోదరుడు,

రాహుల్ ఝా అలియాస్ ఛోటే మిశ్రా పార్శిళ్ల బుకింగ్ ఏజెంట్,

సచిన్ మిశ్రా సత్యం మిశ్రా బంధువు – ముంబయి నెట్వర్క్ ప్రతినిధి,

అన్నతో కలిసి దందా,

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జులై 2 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన సత్యం మిశ్రా ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఇంటర్మీడియట్ చదువును మధ్యలోనే ఆపేశాడు. జీవనోపాధి కోసం మొదట్లో పెయింటర్‌గా, ఆ తర్వాత లారీ డ్రైవర్‌గా మారాడు. లారీలలో వివిధ రాష్ట్రాలకు సరుకులను చేరవేసే క్రమంలో అతడు తరచూగా ముంబయి నగరానికి వెళ్లేవాడు. ఈ నేపథ్యంలో 2018లో గంజాయికి బానిసైన సత్యం మిశ్రాకు డ్రగ్స్ వాడేవారితో పరిచయాలు ఏర్పడ్డాయి. సులభంగా డబ్బు సంపాదించాలనే ఆశతో తన అన్న శుభమ్ మిశ్రాతో కలిసి ఈ దందా ప్రారంభించాడు. బంధువు సచిన్ మిశ్రా, రాహుల్ ఝా, సంతోష్ పండిట్‌లతో కలిసి ఒక ముఠాగా ఏర్పడి అక్రమ గంజాయి వ్యాపారంలోకి దిగాడు.

**పోస్టల్, ప్రైవేటు కొరియర్ల ద్వారా డెలివరీ:**

జార్ఖండ్ లోని తమ స్వగ్రామంలో వారు గంజాయిని పండించడంతో పాటు వివిధ ప్రాంతాల నుంచి గంజాయిని సేకరించే ఈ ముఠా.. దానిని హైదరాబాద్, ముంబయి, చెన్నై, కేరళ, రాజస్థాన్, జార్ఖండ్, ఢిల్లీ, బెంగళూరు సహా దేశవ్యాప్తంగా దాదాపు 21 రాష్ట్రాల్లో కస్టమర్లకు విక్రయించేది. ఇందుకోసం జార్ఖండ్‌లోని ఇస్రీ బజార్, పుస్రో బజార్ పోస్ట్ ఆఫీసులు ద్వారా పార్శిళ్లను పంపేవారు. స్పీడ్ పోస్ట్ బుకింగ్ సమయంలో పార్శిల్ లో మెడిసిన్ ఉందంటూ పోస్టల్ అధికారులకు చెప్పేవారు. సత్యం మిశ్రా, అతని సోదరుడు శుభమ్ మిశ్రాలు గంజాయి పార్సెల్స్ సిద్ధం చేయగా, పరారీలో ఉన్న రాహుల్ ఝా వాటిని పోస్ట్ ఆఫీసులలో బుక్ చేసే బాధ్యతలు చూసేవాడు. అవసరమైన సమయాల్లో సత్యం, శుభమ్‌లు కూడా స్వయంగా బుకింగ్ చేసేవారు. వాట్సాప్, ఇతర సోషల్ మీడియా వేదికల ద్వారా ఆర్డర్లు స్వీకరించి, డెలివరీ వివరాలు, చెల్లింపులను సమన్వయం చేసుకునేవారు.

ఏడాదికి రూ. 2 కోట్ల అక్రమ సంపాదన:

ఈ అంతర్రాష్ట్ర ముఠా దేశవ్యాప్తంగా రోజుకు సగటున 80 నుంచి 100 ఆర్డర్లను పూర్తి చేసేది. ఇందులో రోజుకు 8 నుంచి 10 పార్శిళ్లను స్పీడ్ పోస్ట్ ద్వారా పంపేవారని దర్యాప్తులో వెల్లడైంది. ప్రతి పార్సిల్‌లో సాధారణంగా 50 గ్రాముల నుంచి 250 గ్రాముల వరకు గంజాయిని ప్యాక్ చేసి, కస్టమర్ల నుంచి ఆర్డర్ పరిమాణాన్ని బట్టి రూ. 1,500 నుంచి రూ. 8,000 వరకు వసూలు చేసేవారు. ఈ పద్ధతిలో రోజుకు సుమారు రూ. ఒక లక్షకు పైగా, నెలకు దాదాపు రూ. 30 నుంచి 35 లక్షలు ఆర్జిస్తూ,ఏడాదికి సుమారు రూ. 4 నుంచి 5 కోట్ల రూపాయల భారీ టర్నోవర్‌తో ఈ అక్రమ దందా సాగించినట్లు పోలీసుల విచారణలో తేలింది. తపాలా సేవల ద్వారా పంపడమే కాకుండా, ముంబై నగరంలో కూడా వీరు భారీ నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసుకున్నారు. ముంబైలో వీరికి 1000 మందికి పైగా రెగ్యులర్ కస్టమర్లు ఉన్నట్లు గుర్తించారు. నిందితుడు శుభమ్ మిశ్రా స్వయంగా జార్ఖండ్ నుంచి రైళ్ల ద్వారా భారీ మొత్తంలో గంజాయిని ముంబైకి తరలించేవాడని, అక్కడ సచిన్ మిశ్రా, సంతోష్ పండిత్ అనే సహచరుల ఇళ్లలో ఈ గంజాయిని రహస్యంగా నిల్వ చేసేవారని పోలీసులు తెలిపారు. జార్ఖండ్‌లోనే ఉంటూ వాట్సాప్ ద్వారా ముంబైలోని ఖాతాదారులను సత్యం, శుభమ్ పర్యవేక్షించేవారు. పోలీసుల కళ్లుగప్పేందుకు వీరు 'మ్యాంగో', స్టిక్, ఫ్లేవర్ ఉదాహరణకు: 1 మ్యాంగో, 3 మ్యాంగో, 10 మ్యాంగో') వంటి కోడ్ పదాలను వివిధ పరిమాణాల గంజాయిని సూచించడానికి ఉపయోగించేవారు. వివిధ యూపీఐ , ఖాతాల ద్వారా ఆన్‌లైన్ పేమెంట్స్ ఖరారైన వెంటనే ఆ వివరాలను ముంబైలోని తమ సహచరులకు పంపేవారు. ముంబైలోని అనుచరులు ఆ గంజాయిని చిన్న చిన్న ప్యాకెట్లుగా మార్చి, పోలీసులకు ఎలాంటి అనుమానం రాకుండా లోకల్ ట్రైన్లు, ఆటో రిక్షాల వంటి ప్రజా రవాణా వ్యవస్థల ద్వారా కస్టమర్లకు చేరవేసేవారు.

ఇస్రీ బజార్ పోస్ట్ ఆఫీస్ ద్వారా హైదరాబాద్‌కు చెందిన ఒకరికి ఈ ముఠా గంజాయి పార్సెల్ పంపింది. ఈ సమాచారం అందుకున్న హెచ్-న్యూ పోలీసులు అతడిని అదుపులోకి తీసుకుని ప్రశ్నించడంతో ఈ సప్లై లింక్ బయటపడింది. అలాగే పుస్రో బజార్ పోస్ట్ ఆఫీస్ నుండి మరో కస్టమర్‌కు కూడా గంజాయి పార్సెల్ పంపింది. వీరిద్దరిని అదుపులోకి తీసుకున్నామని తెలియగానే నిందితులు పోలీసులకు దొరకకుండా తమ గుర్తింపును మార్చుకుని పరారయ్యే ప్రయత్నం చేశారు. ఈ ఘటనలపై గుడిమల్కాపూర్, ఎస్ఆర్ నగర్ పోలీస్ స్టేషన్లలో వేర్వేరుగా కేసులు నమోదయ్యాయి. ఈ కేసుల్లో గంజాయిని బుక్ చేసుకున్న హైదరాబాద్‌కు చెందిన సుశాంత్ వ్యాస్, లడ్డు అనే ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసి, వారి నుంచి రెండు కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

గంజాయి విక్రయాల ద్వారా వచ్చే సొమ్మును చేరవేసేందుకు, పోలీసుల దర్యాప్తును పక్కదారి పట్టించేందుకు సత్యం మిశ్రా వివిధ బ్యాంకు ఖాతాలను, ఫోన్ యాప్ ద్వారా పలు యూపీఐ ఐడీలను ఉపయోగించాడు. తన తల్లి పేరు మీద ఉన్న జార్ఖండ్ గ్రామీణ బ్యాంక్ ఖాతా ద్వారా యూపీఐతో నిధుల మూలాలను దాచేందుకు మనీ లాండరింగ్‌కు పాల్పడ్డాడు.

ఈ కేసుల దర్యాప్తులో కీలక విషయాలు బయటకు వచ్చాయి. గంజాయి అక్రమ రవాణాకు ఇండియా పోస్ట్ ను ఉపయోగించారు. స్పీడ్ పోస్ట్ ద్వారా పార్శిళ్లను పంపించేశారు. అవన్నీ రైళ్లలో, విమానాల్లో వివిధ రాష్ట్రాలకు వెళ్లేవి. హైదరాబాద్ కు కూడా పార్శిళ్లు విమానాల ద్వారా వచ్చినట్లు దర్యాప్తులో తేలింది. రైళ్లలో కానీ, విమానాల్లో పార్శిళ్లకు ఎలాంటి స్కానింగ్ జరగలేదని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఇలాంటి ఘటనల గురించి సంబంధింత శాఖల ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వాలని హైదరాబాద్ సిటీ పోలీస్ నిర్ణయించింది.

అక్రమంగా సంపాదించిన సొమ్మును నిందితులు వారి పాత్రల ఆధారంగా పంచుకునేవారు. ఆ డబ్బుతో భారీగా బంగారు ఆభరణాలు, విలాసవంతమైన వాహనాలు కొనుగోలు చేశారు. అరెస్ట్ అయిన సత్యం మిశ్రాను రిమాండ్‌కు తరలించగా, పరారీలో ఉన్న మిగిలిన నలుగురు నిందితుల కోసం గాలింపు కొనసాగుతోంది.

కొరియర్ సర్వీసుల ద్వారా గంజాయి రవాణా అవుతున్న వ్యవహారం వెలుగుచూడటంతో.. హైదరాబాద్ నగర పోలీసు యంత్రాంగం కొరియర్ ఏజెన్సీలపై నిఘా తీవ్రం చేస్తోంది. నగరవ్యాప్తంగా ఉన్న అన్ని కొరియర్ ఏజెన్సీలు తాము బుక్ చేసే, డెలివరీ చేసే ప్రతి పార్సిల్‌ను విధిగా స్కాన్ చేయాలని చేస్తోంది. కొరియర్ల ద్వారా సాగుతున్న ఈ మత్తు దందాపై ప్రజలు కూడా పూర్తి అవగాహన కలిగి ఉండాలని, తమకు ఎలాంటి సంబంధం లేని లేదా తాము ఆర్డర్ చేయని అపరిచిత పార్శిళ్లు తమ చిరునామాకు వస్తే అప్రమత్తంగా వ్యవహరించాలని, అనుమానం వస్తే వెంటనే డయల్ 100కి, హెచ్-న్యూ నంబర్ 8712661601 ఫోన్ చేసి తెలియజేయాలని కోరుతోంది. పోలీసుల దృష్టికి తీసుకురావాలని కోరారు. డ్రగ్స్ మహమ్మారిని నిర్మూలించేందుకు తెలంగాణ ప్రభుత్వం అత్యంత నిబద్ధతతో ఉంది. యువత ఇటువంటి వ్యసనాలకు బానిస కాకుండా కాపాడేందుకు తల్లిదండ్రులు కూడా నిరంతరం అప్రమత్తంగా ఉంటూ, తమ పిల్లల ప్రవర్తనను గమనిస్తూ ఉండాలని హైదరాబాద్ సిటీ పోలీస్ సూచిస్తోంది.

ఈ అంతర్రాష్ట్ర ముఠా నెట్ వర్క్ ఛేదనలో 22 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. హెచ్-న్యూ డీసీపీ శ్రీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, ఐపీఎస్ మార్గదర్శకత్వంలో.. ముఖ్యంగా ఇన్స్పెక్టర్లు బాలస్వామి, నాగార్జున, ఎస్సై మనోజ్ కుమార్, ఏఎస్సైలు చక్రపాణి, సుబ్బారావు, హెడ్ కానిస్టేబుల్ ఉమాశంకర్ తో పాటు కానిస్టేబుళ్లు కీలకపాత్ర పోషించారు. వారందరినీ హైదరాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీ వీసీ సజ్జనర్, ఐపీఎస్ గారు ప్రత్యేకంగా అభినందించారు.

## 77వ వన మహోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్

సత్తుపల్లి (విజన్ ఆంధ్ర) : ఆశా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 3వ తేదీన నిర్వహించనున్న 77వ వన మహోత్సవం సందర్భంగా సత్తుపల్లి పట్టణంలోని జేవీఆర్ డిగ్రీ కళాశాలలో జరుగుతున్న పనులను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పరిశీలించారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. అనంతరం ద్వారకాపురి కాలనీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జీవీ మాల్ ఆధ్వర్యంలో 77వ వన మహోత్సవ కార్యక్రమానికి సంబంధించిన లోగో టీ-షర్టులను డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గాదె చెన్నకేశవరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సత్తుపల్లి లో సాయి పూజిత ఎలెక్ట్రికల్ బైక్ షో రూమ్ ను సందర్శించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య

సత్తుపల్లి (విజన్ ఆంధ్ర) : సత్తుపల్లి పట్టణంలో నూతనంగా సాయి పూజిత శ్రీనివాసరావు ప్రారంభించిన సాయి పూజిత ఎలెక్ట్రికల్ బైక్ షో రూమ్ ను బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య గురువారం సందర్శించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ మాజీ గ్రంధాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు సత్తుపల్లి పట్టణ బిఆర్ఎస్ పార్టీ కార్యదర్శి మల్లూరి అంకమరాజు, మాజీ కౌన్సిలర్ చాంద్ పాషా, సత్తుపల్లి బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కోశాధికారి వేదుళ్ల నాగు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బల్వంతాపూర్‌లో ఘనంగా ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



మల్యాల, జూలై 02 (విజన్ ఆంధ్ర) : మల్యాల మండలం, బల్వంతాపూర్ గ్రామంలో జోగు అనిల్ నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి చొప్పదండి శాసనసభ్యులు, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మేడిపల్లి సత్యంహాహాముఖ్య అతిథిగా హాజరయ్యారు. ?ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంహాహారిబ్బన్ కట్ చేసి నూతన ఇందిరమ్మ ఇంటిని ఘనంగా ప్రారంభించారు. అనంతరం గృహ యజమాని జోగు అనిల్ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారికి నూతన వస్త్రాలను అందజేసి ఆశీర్వదించారు. పేదల సొంతింటి కలలను నిజం చేయడమే ఇందిరమ్మ రాజ్యం ముఖ్య ఉద్దేశమని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మల్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, సర్పంచులు దారం ఆదిరెడ్డి, తైదల కరుణ, ఇట్టిరెడ్డి శ్వేత అంజిరెడ్డి, అలాగే ముఖ్య నాయకులు నక్క అనిల్, దొమ్మటి మల్లయ్య మరియు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# దొంగ, చెత్త అంటారా.? నిరూపించండి

## - లక్ష్మారెడ్డిపై సుదర్శన్ గౌడ్ ఫైర్



**బీసీల ఆత్మగౌరవం దెబ్బతీస్తే రాజకీయ సమాధి తప్పదన్న హెచ్చరిక**

**- చెత్త, దొంగ వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి - బహిరంగ క్షమాపణ డిమాండ్**

**- రైతుల కోసమే పనిచేశా - ఆధారం ఉంటే నిరూపించాలన్న సవాల్**

**- బీసీల ఓట్లు కావాలి కానీ గౌరవం లేదా - లక్ష్మారెడ్డిని నిలదీసిన సుదర్శన్ గౌడ్**

**- హరీష్ రావు ముందు చప్పట్ల కోసం వ్యక్తిగత మాటలు మాట్లాడారు**

**- బీసీల ఆత్మగౌరవంతో చెలగాటం ఆడితే ప్రజలే చరమగీతం పాడతారు**

జడ్చర్ల, జులై 02,(విజన్ ఆంధ్ర) : జడ్చర్లలో రాజకీయ దుమారం రేగింది. బీఆర్ఎస్ ఎస్ఐఆర్ సదస్సులో హరీష్ రావు సమక్షంలో మాజీ ఎమ్మెల్యే సి. లక్ష్మారెడ్డి తనపై చేసిన చెత్త, దొంగ వ్యాఖ్యలపై బాదేపల్లి పీఏసీఎస్ చైర్మన్ పాలెం సుదర్శన్ గౌడ్ తీవ్రంగా స్పందించారు. నా రాజకీయ జీవితం ప్రజలకు తెరిచిన పుస్తకం. రైతుల కోసం పనిచేసిన నన్ను వ్యక్తిగతంగా దూషించడం సిగ్గుచేటు. పార్టీ మారే సమయంలోనే రాజకీయ మర్యాద పాటించి సమాచారం ఇచ్చా. ఆ మర్యాదనే ఇప్పుడు మార్కుల కోసం వాడుకోవడం సరికాదు అని ఆయన మండిపడ్డారు. చప్పట్ల కోసం వ్యక్తిగత మాటల్ని వేదికపైకి లాగడం లక్ష్మారెడ్డి రాజకీయ స్థాయిని చూపిస్తోందన్నారు. బెదిరింపులకు భయపడేది లేదు. ప్రజలు మిమ్మల్ని ఎందుకు ఓడించారో ఆలోచించండి. అధికారం పోయినా అహంకారం మాత్రం తగ్గలేదు అని ఘాటుగా విమర్శించారు. నేను రైతుల కోసమే పనిచేశా. ఎవరినీ ఇబ్బంది పెట్టలేదు. ఆధారం ఉంటే చూపించండి. లేకపోతే ప్రజల్ని తప్పుదోవ పట్టించొద్దు అని సవాల్ విసిరారు. ఇతర పార్టీల నుంచి బీఆర్ఎస్‌లోకి వచ్చిన నాయకులంతా మంచివారై, కాంగ్రెస్‌లో చేరిన తాము మాత్రమే దొంగలమా అని ప్రశ్నించారు. తాను సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి నాయకత్వంలో నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నానని, దీన్ని జీర్ణించుకోలేకే వ్యక్తిగత దాడులు చేస్తున్నారని ఆరోపించారు. చెత్త, దొంగ వ్యాఖ్యల్ని బహిరంగంగా వెనక్కి తీసుకుని క్షమాపణ చెప్పాలని, లేదంటే జడ్చర్ల ప్రజలే గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

బీసీల అంశాన్ని ప్రస్తావిస్తూ, మహబూబ్‌నగర్ మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడకుండా అడ్డుకోవడం బీసీ సమాజాన్ని కించపరిచే చర్య అన్నారు. బీసీల ఓట్లు కావాలి, కానీ బీసీ నాయకులకు గౌరవం అక్కర్లేదా.? బీసీల ఓట్లతో ఎదిగి ఇప్పుడు అదే నాయకత్వాన్ని అణగదొక్కుతున్నారు అని నిలదీశారు. తెలంగాణ ఉద్యమంలో లక్ష్మీనరసింహ గౌడ్, యు. ఆనంద్ తదితరులతో కలిసి తొలి నుంచి పనిచేశామని, ఆ రోజుల్లో లక్ష్మారెడ్డి ఎక్కడున్నారని ప్రశ్నించారు. పార్టీలు మారిన ఘనత మీకే దక్కుతుంది. బీజేపీ నుంచి టీఆర్ఎస్‌కు, మళ్లీ కాంగ్రెస్‌కు వెళ్లేందుకు ప్రయత్నించింది మీరే. ఇప్పుడు మాకు నీతులు చెప్పొద్దు అని ఎండగట్టారు. చివరగా బీసీల ఆత్మగౌరవంతో చెలగాటం ఆడితే జడ్చర్ల ప్రజలు రాజకీయంగా చరమగీతం పాడతారని, బీసీల సత్తా ఏంటో తగిన సమయంలో చూపిస్తామని సుదర్శన్ గౌడ్ హెచ్చరించారు.

# హోరెత్తుతున్న సింగరేణి అధికారుల దీక్షలు!!

**- హక్కుల సాధనకై పోరుబాట**

**- జీతాల అప్‌గ్రేడేషన్, పీఆర్పీ చెల్లింపులకై పట్టు**

**- సంఘీభావంతో పూర్తి మద్దతు ప్రకటిస్తున్న నాయకులు**



పెద్దపల్లి బ్యూరో చీఫ్, జూలై 2 (విజన్ ఆంధ్ర) : సింగరేణి రామగుండం ఏరియా-1 పరిధిలో కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా సింగరేణి శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారంతో విజయవంతంగా నాలుగో రోజుకు చేరుకున్నాయి. అధికారుల దీర్ఘకాలిక సమస్యల త్వరిత పరిష్కారం కోసం జూన్ 29 నుండి ప్రారంభమైన ఈ దీక్షా శిబిరానికి అధికారుల నుండి పెద్ద ఎత్తున మద్దతు లభిస్తోంది.

నాలుగవ రోజు దీక్షల్లో కూర్చున్న అధికారులు

రాజేంద్ర ప్రసాద్ -- జిడికె సీఎం అడిషనల్ మేనేజర్

యం.సత్యనారాయణ -- జేఎంజి

నూతి శ్రీనివాస్ -- జిడికె వన్ ఇంక్లైన్ అండర్ మేనేజర్

డాక్టర్ వి.శ్రీనివాస్ రావు -- ఏహెచ్ మెడికల్ సూపరింటెండెంట్

డాక్టర్ టి.సబిత -- ఏహెచ్ మెడికల్ సూపరింటెండెంట్

ఈ సందర్భంగా ఈ ప్రతినిధులు మాట్లాడుతూ, సింగరేణి సంస్థ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న అధికారుల పట్ల యాజమాన్యం నిర్లక్ష్య వైఖరిని వీడాలని డిమాండ్ చేశారు. "మా ఐక్యతే మా బలం - హక్కుల కోసం కలిసి పోరాడుదాం" అనే నినాదంతో సమస్యల పరిష్కారం అయ్యే వరకు వెనకడుగు వేసేది లేదని స్పష్టం చేశారు.

ప్రధాన డిమాండ్లు:

జీతాల అప్‌గ్రేడేషన్ అధికారుల జీతాల అప్‌గ్రేడేషన్‌ను యాజమాన్యం వెంటనే అమలు చేయాలి.

పీఆర్పీ చెల్లింపులు జీతంలో భాగమైన పీఆర్పీ బకాయిలను తక్షణమే విడుదల చేయాలి.

పారదర్శక ప్రమోషన్ పాలసీ

సంస్థలో పదోన్నతులకు సంబంధించి స్పష్టమైన, పారదర్శకమైన ప్రమోషన్ పాలసీని తీసుకురావాలి.

బకాయిల విడుదల సింగరేణి సంస్థకు రావాల్సిన అన్ని రకాల బకాయిలను వెంటనే విడుదల చేయాలి. అని తెలిపారు.

"సమస్యల పరిష్కారం వరకు పోరాటం కొనసాగిస్తాం. అధికారుల హక్కుల కోసం కలిసికట్టుగా పోరాడుతూనే, సింగరేణి అభివృద్ధిలో మా పాత్రను నిరంతరం కొనసాగిస్తాం అని పిడికిలి బిగించి నినదించారు కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ సభ్యులు.

ఈ దీక్షా శిబిరంలో "సింగరేణి అధికారుల ఐక్యత వర్ధిల్లాలి" అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

# అందరికి ధన్యవాదాలు - దేవల్ల శశికళ



అనంతపురం టౌన్ జూన్ 30 ( విజన్ ఆంధ్ర ) : విధి నిర్వహణలో అన్నివిధాలుగా సహకరించి తోడ్పాటు అందించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలని ఐసీడీస్ పీడీ దేవల్ల శశికళ అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఆమె మాట్లాడుతూ తనను ఇంతగా అభిమానించి ఉద్యోగ జీవితంలో సహకరించిన సీడీపీఓలు,సిబ్బంది కి ఆమె ప్రత్యేకంగా అభినందించారు. ఒకానొక సమయంలో శశికళ ఉద్యోగ విరమణ చేస్తున్న సమయంలో కొందరు బోవోద్వేగానికి లోనవ్వుతు కనిపించారు.

# జూలై 10న విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయండి..

**పిడిఎస్ యు,ఏఐఎస్ ఎఫ్**

గద్వాల జూలై 02 (విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో పిడిఎస్ యు,ఏఐఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో జూలై 10న విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పిడిఎస్ యు.జిల్లా అధ్యక్షులు హాలింపాష మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడం, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడం, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించడం, ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజు దోపిడీని అరికట్టడం వంటి డిమాండ్ల సాధన కోసం జూలై 10న రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు,ఏఐఎస్ ఎఫ్. నాయకులు గాయత్రి, పుష్ప,మౌనిక, దీపిక,అరుణ, జ్యోతి, శిరీష,కృష్ణవేణి,మాధవి, శ్రేయ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ అధ్యాపక ఖాళీల భర్తీకి 7న సమావేశం: డిసిఓ ఏఆర్ లక్ష్మి



తెలకపల్లి, జులై 2( విజన్ ఆంధ్ర) మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకులంలో ఉపాధ్యాయ అధ్యాపక ఖాళీల భర్తీకి ఈనెల 7న డెమో నిర్వహించనున్నట్లు డి సి ఓ ఏ ఆర్ లక్ష్మీ తెలిపారు. 2026, 27 సంవత్సరానికి తాత్కాలిక ప్రాతిపదికన నిర్వహించే డెమోకు అర్హత కలిగిన అభ్యర్థులు హాజరుకావాలని కోరారు టెట్ పాసైన అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు జిరాక్స్ కాపీలను తీసుకు రావాలని తెలిపారు పోస్టులు, పిఈటి,ఇంగ్లీష్ ,నర్సు,ఫిజిక్స్, డిగ్రీ కళాశాలలో వృక్షశాస్త్రం, సాంఖ్యక శాస్త్రం, విభాగాలలో ఖాళీలు ఉన్నట్లు, అదేవిధంగా బాలుర కళాశాల పాఠశాలలో పిజిటి, సోషల్, ఇంగ్లీష్, టీజీటీ,ఫిజికల్ సైన్స్,బయోసైన్స్,ఆర్ట్ ,క్రాఫ్ట్, మ్యూజిక్, పిఈటి,పిడీ, ఖాళీలు ఉన్నాయని తెలిపారు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు నిర్వహించే డెమోలో అర్హత కలిగిన అభ్యర్థులు పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని డిసిఓ ఏ ఆర్ లక్ష్మి తెలిపారు.

# గుండెపోటుతో యువ రైతు మృతి

కేటీదొడ్డి జూలై 2 (విజన్ ఆంధ్ర) : వ్యవసాయ పొలం దున్నుతూ ఓ యూవ రైతు మృతి చెందారు. ఈ ఘటన గురువారం జోగులాంబ గద్వాల జిల్లా కేటీ దొడ్డి మండల పరిధిలోని చింతలకుంట గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. చింతలకుంట గ్రామానికి చెందిన యువరైతు మాల వీరేష్(30) వ్యవసాయం చేస్తూ జీవిస్తున్నారు. గురువారం తన వ్యవసాయ పొలం దున్నుతూన్న క్రమంలో గుండెపోటు రావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు.ఆ యువ రైతుకు భార్య, కూతురు ఉన్నారు. రైతు కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ ఘటనతో చింతలకుంట గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# అంగన్వాడి కొలువులకు జిల్లాలో బీసీలు లేరా..?

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్ రామచంద్రారెడ్డి



అయిజ జులై 02( విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణ కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్ రామచంద్రారెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ

తెలంగాణ రాష్ట్రంలో వెలుబడినటువంటి అంగన్వాడి నోటిఫికేషన్ లో జోగులాంబ గద్వాల జిల్లా లో మొత్తం 73 అంగన్వాడి సెంటర్లకు సంబంధించిన పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగింది. అందులో కనీసం ఒక్కటి అంటే ఒక్క పోస్టు కూడా బీసీలకు రిజర్వేషన్ చేయకపోవడం శోచనీయం అని అన్నారు. ఈ భారత దేశంలో ఎక్కువ శాతం బీసీలే, జిల్లాలో కూడా బీసీ బిడ్డలే అలాంటిది బీసీలకు ఒక్క స్థానం కూడా కేటాయించకపోవడం చాలా బాధాకరం అని తెలిపారు. ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిసి కులగనన అని చెప్పి దేశంలోనే మేమే రోల్ మోడల్ అని డబ్బా కొట్టుకొని, ఈరోజు జోగులాంబ గద్వాల జిల్లాలో బీసీలకు ఒక్క అంగన్ వాడి టీచర్ కూడా కేటాయించకపోవడం చాలా బాధాకరం అని ఆవేదన వ్యక్తం చేశారు. అంటే బీసీ బిడ్డలు కేవలం ఓటు బ్యాంకుకు మాత్రమేనా అని దుయ్యబట్టారు.రాబోయే ఎన్నికల్లో తప్పకుండా బీసీలు బుద్ధి చెబుతారని అని వారు మండిపడ్డారు. ప్రభుత్వం వెంటనే ఈ జిల్లాలో విడుదలైనటువంటి అంగన్వాడీ పోస్టులకు విడుదలైన నోటిఫికేషన్ పునర్ పరిశీలించి నోటిఫికేషన్ వెయ్యాలని వారు అన్నారు.

ఈ కార్యక్రమంలో బిజెపి అయిజ మండల అధ్యక్షులు గోపాలకృష్ణ, బిజెపి సీనియర్ నాయకులు భగత్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్, బిజెపి నాయకులు భీమన్న, మహేష్, ప్రదీప్ స్వామి, శివ, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ జేఏసీ ఆధ్వర్యంలో కళాశాలల బంద్ విజయవంతం

**- ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదలతో పాటు జీవో-7 ఉపసంహరించుకోవాలని డిమాండ్**

కల్వకుర్తి జూలై 2 (విజన్ ఆంధ్ర) : రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం, బీసీ జేఏసీ పిలుపు మేరకు కల్వకుర్తి పట్టణంలో బీసీ సంఘాల ఆధ్వర్యంలో గురువారం ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలను విజయవంతంగా బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంఘాల నాయకులు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, జీవో నెం.7ను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఫీజు బకాయిల కారణంగా కళాశాల యాజమాన్యాలు విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వడంలో జాప్యం చేస్తున్నాయని, దీంతో విద్యార్థులు ఉన్నత విద్యకు వెళ్లేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్కాలర్‌షిప్‌లు సకాలంలో అందకపోవడంతో పేద విద్యార్థులు మధ్యలోనే చదువును మానేయాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు. కమిటీల పేరుతో కాలయాపన చేయకుండా ప్రభుత్వం వెంటనే ఫీజు బకాయిలను విడుదల చేసి విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కల్పించాలని కోరారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, పాఠశాలల సంఖ్య తగ్గించే నిర్ణయాలను పునఃపరిశీలించాలని సూచించారు. రాష్ట్రంలో వెంటనే మెగా డీఎస్సీ నిర్వహించాలని, గురుకుల పాఠశాలల్లో మెరుగైన వసతులు కల్పించాలని, విద్యాశాఖ మంత్రిని నియమించి విద్యా వ్యవస్థను మరింత పటిష్టం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బీసీ జేఏసీ నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సబ్ ప్లాన్ సాధన సమితి అధ్యక్షుడు మేకల రాజేందర్, బీసీ సంఘాల నాయకులు భాను చందర్, సురేష్ మోడీ, దారమోని గణేష్, శివ, సామ్రాట్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఓటు హక్కును కాపాడుకోవాలి ..

**- బిజెపి జిల్లా యువ నాయకురాలు డికే. స్నిగ్ధ రెడ్డి**

మల్దకల్ జూలై 2 (విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలో పాల్వాయి గ్రామంలో బిజెపి సీనియర్ నాయకుడు పాల్వాయి రాముడు అధ్యక్షతన ఓటర్ల జాబిత సమగ్ర సవరణ ప్రక్రియ బూత్ లెవెల్ ఏజెంట్ల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి పార్టీ జిల్లా యువ నాయకురాలు డికె. స్నిగ్ధ రెడ్డి హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ

ఓటు హక్కును కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని అన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(ఎస్ఐఆర్) ప్రక్రియ ద్వారా చనిపోయిన వారు, ఇల్లు మారిన వారు ,డబల్ ఎంట్రీ ల పేర్లను తొలగించి 18 ఏళ్లు నిండిన అర్హులైన పతి భారతీయుడిని ఓటరు జాబితాలో చేర్పించాలన్నారు. ఈనెల ప్రారంభమయ్యే ఇంటింటి సర్వేలో కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రజాస్వామ్య పరిరక్షణలో అత్యంత కీలకమని అన్నారు.ప్రతి అర్హుడైన ఓటర్ పేరు జాబితాలో ఉండేలా బిఎల్ఏ లు అప్రమంతంగా పనిచేయాలని సూచించారు. నిజమైన ఓటర్లు ఇబ్బంది పడకుండా ప్రజలకు అండగా నిలవాలని తెలియజేశారు.



ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు ,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండల వెంకట రాములు ,జిల్లా ప్రధాన కార్యదర్శి రవి కుమార్ ఎక్బోటే, మండల అధ్యక్షుడు తిరుపతి రెడ్డి,బిజెపి సీనియర్ నాయకులు బాబుల్ రెడ్డి, వాసు రెడ్డి ,పసుల రామకృష్ణ, గోకారి ,గంగా దర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## అన్ని కాలనీలలో మౌలిక సదుపాయాలు కల్పనే ధ్యేయం

### - మాజీ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్

అల్వాల్, జూలై 2, (విజన్ ఆంధ్ర): కాలనీలలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడమే తన ధ్యేయమని మచ్చబొల్లారం డివిజన్ మాజీ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ అన్నారు. గురువారం మచ్చబొల్లారం
లోని స్రవంతినగర్‌లో రూ
35 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించనున్న సిసి రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... కాలనీలో అంతర్గత కనెక్టివిటీని మెరుగుపరచ డానికి ఈ రోడ్లు చాలా కీలకమైనవన్నారు. ఈ రోడ్ నిర్మాణంతో స్థానికులకు రవాణా సౌకర్యం మరింత గణనీయంగా పెరుగుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో
కాలనీ అధ్యక్షుడు వెంకట్ రెడ్డి, దిలీప్, శ్రీనివాస్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, హరీష్, భాస్కరాచారి, మధు సూధన్‌రెడ్డి, రాఘవాచారి, రజిత, మమత, శ్రీజ, దివ్య, శోభ, మంజుల, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సురేందర్ రెడ్డి, లడ్డురెడ్డి, శ్రీశైలం, అరుణ్, సంపత్ యాదవ్, నవీన్, స్వామి డి, సురేందర్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ తిమ్మప్ప స్వామి భక్తులకు వసతి గృహ నిర్మాణం కు భూమి పూజ

మల్దకల్ జూలై 02 (విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయానికి వచ్చే భక్తులకు కర్నూలు పట్టణానికి చెందిన సజ్జన్ గాండ్ల గంగప్ప జ్ఞాపకార్థం సజ్జన్ గండ్ల రాజశేఖర్ దంపతులు రూ.10 లక్షల వ్యయంతో నిర్మించే వసతిగృహ భవన నిర్మాణానికి గురువారం భూమి పూజ నిర్వహించారు. దేవాలయ వ్యవస్థాపక వంశీయుడు శ్రీ కృష్ణ మాన్య పట్వారి ప్రహల్లాద రావు, ఈవో సత్య చంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు జోషి రమేష్ ఆచారి,రవి ఆచారి,చంద్రశేఖర రావు, వాల్మీకి పూజారులు పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయంలో పూజలు నిర్వహించి స్వామివారి శేష వస్త్రాన్ని చిత్రపటాన్ని దాతలకు అందజేశారు.

# ప్రభుత్వ ఆదాయానికి గండి..!

పెద్దపల్లి, జూలై 2 విజన్ ఆంధ్ర ): పెద్దపల్లి జిల్లాలో అక్రమ మట్టి (మొరం) తరలింపు రోజురోజుకూ విస్తరిస్తూ ప్రభుత్వ ఆదాయానికి భారీ గండిగా మారిందనే ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు లేకుండా లేదా అనుమతులను ఉల్లంఘిస్తూ రాత్రింబవళ్లు వందలాది ట్రిప్పులతో లారీల ద్వారా మట్టిని తరలిస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ అక్రమ రవాణాతో ప్రభుత్వానికి రావాల్సిన రాయల్టీ ఆదాయం కోట్ల రూపాయల్లో నష్టపోతుండగా, సంబంధిత అధికారులు మాత్రం చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు.
స్థానికుల కథనం ప్రకారం జిల్లాలోని పలు ప్రాంతాల్లో మట్టి తవ్వకాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. పర్యావరణ నిబంధనలు, మైనింగ్ నిబంధనలు పట్టించుకోకుండా మట్టిని తరలిస్తున్నప్పటికీ, తనిఖీలు నిర్వహించాల్సిన అధికారులు స్పందించడం లేదని వారు విమర్శిస్తున్నారు. పగలు, రాత్రి తేడా లేకుండా లారీలు తిరుగుతుండటంతో గ్రామీణ రహదారులు దెబ్బతింటున్నాయని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెబుతున్నారు. ఈ అక్రమ వ్యవహారంపై పెద్దపల్లికి చెందిన సానికొమ్మి రామిరెడ్డి జిల్లా కలెక్టర్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు సమాచారం. జిల్లాలో జరుగుతున్న అక్రమ మట్టి తరలింపును వెంటనే నిలిపివేయాలని, నిబంధనలు ఉల్లంఘిస్తున్న లారీలను స్వాధీనం చేసుకుని బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన వినతిపత్రంలో కోరినట్లు తెలిసింది. అలాగే ప్రభుత్వ ఆదాయానికి జరుగుతున్న నష్టంపై సమగ్ర విచారణ జరిపించాలని విజ్ఞప్తి చేసినట్లు సమాచారం.
అక్రమ మట్టి రవాణాను ప్రశ్నించే వారిపై కొందరు దురుసుగా ప్రవర్తిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఫిర్యాదు చేస్తే బెదిరింపులు, దుర్భాషలాడటం, భయాందోళనలకు గురిచేయడం వంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయని చెబుతున్నారు. దీంతో చాలామంది ప్రజలు బహిరంగంగా ఫిర్యాదు చేసేందుకు కూడా వెనుకాడుతున్న పరిస్థితి నెలకొన్నట్లు పేర్కొంటున్నారు.
జిల్లాలోని గుట్టలు, మట్టి నిల్వలు క్రమంగా కనుమరుగవుతున్నప్పటికీ మైనింగ్, రెవెన్యూ, పోలీసు శాఖల మధ్య సమన్వయం లేకపోవడం వల్ల అక్రమ రవాణాకు అడ్డుకట్ట పడటం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. గతంలో కూడా పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పరిస్థితిలో మార్పు రాలేదని వారు అంటున్నారు.
ప్రభుత్వ ఖజానాకు చేరాల్సిన ఆదాయం అక్రమ మార్గాల్లో కొందరి జేబుల్లోకి వెళ్తోందని, దీనిపై జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించి అక్రమ మట్టి తవ్వకాలు, రవాణాపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఫిర్యాదులపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## అంకాలయ్య దుర్భర పరిస్థితి ఎవరికి రాకూడదు మానవత్వానికి ప్రతిరూపం

### ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బియస్ నారాయణరెడ్డి

మార్కాపురం, జూలై 02 (విజన్ ఆంధ్ర) గిద్దలూరు మండలం అంకాలమ్మ పల్లె గ్రామ నివాసి నల్లగట్ల అంకాలయ్య అనాధ ఒంటరివాడు అని చెప్పుకోవడానికి ఏమాత్రం సందేహం లేదు ఆధార్, ఓటు బియ్యం కార్డు లు లేవు అందువలన ఆరోగ్యశ్రీ వర్తించలేదు ఆయనకి,చిన్నప్పుడే గ్రామం వదిలి గుంటూరు పట్టణంలో వంట మాస్టర్ గా జీవించేవాడు అంతా సవ్యంగా, ఆనందంగానే సాగిపోతూవుండేది.స్వగ్రామానికి వద్దామనే ఆలోచన వచ్చే లోపే ద్విచక్ర వాహనం రూపంలో యాక్సిడెంట్కు గురై దురదృష్టం వెంటాడి మంచానికి పరిమితం చేసింది తుంటి ఎముక విరిగి నొప్పితో బాధపడుతూ మంచంలో ఉన్న అంకాలయ్య బాదను చూడలేక గ్రామస్థులు టి డి పి యువ నాయకుడు మరిబోయిన వీర శేఖర్,బోగిరి తిరుపాలయ్య ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగ టీచర్ బి యస్ నారాయణరెడ్డి కి తెలిపారు నారాయణరెడ్డి హుటా హుటిన అంకాలమ్మపల్లి వెళ్లి ఆయన బాధను చూసి చలించి పోయాడు అదేరోజు గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చూపించదంతో మెరుగైన వైద్యం కోసం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లాలని ఎముకల డాక్టర్ సూచించారు. వారి సూచన మేరకు నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రి లో చేర్పించడం జరిగింది వారం తర్వాత అతనికి అన్ని పరీక్షలు చేసి విరిగిన తుంటిఎముకకు బుధవారం రోజున దాతల ఆర్థిక సహాయ సహకారములతో ఆపరేషన్ చేయడం జరిగింది పది రోజుల నుండి నారాయణ అతనికి దగ్గరుండి సేవలు అందించారు బిఎస్ నారాయణరెడ్డి చేస్తున్న సేవలకు అంకాలమ్మ పల్లె గ్రామవాసులు ధన్యవాదాలు తెలిపారు అదేవిధంగా అంకాలమ్మ పల్లె యువకుల ద్వారా నాకు అంకాలయ్యకు సేవ చేసుకునే భాగ్యాన్ని కల్పించినందుకు అంకాలమ్మ పల్లె గ్రామస్తులకు ఆర్థిక సహాయ సహకారాలు అందించిన దాతలకు మిత్రులకు డాక్టర్లకు సంబంధిత అధికారులకు ధన్యవాదాలు ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి సంఘసేవకులు ప్రథమ స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ జి హెచ్ ఆర్ ఏ సి సి పి సి ఐ మానవ హక్కుల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కృతజ్ఞతలు తెలిపారు ఇంకా వారం రోజులు ఆస్పత్రిలో అంకాలయ్య కు వైద్యాసేవలు అందించాల్చిఉంది ఇందుకోసం ఇంకా కొంత ఆర్థిక సహాయ సహకారాలు అవసరాలు ఉన్నాయనీ ఎవరైనా దాతలు ముందుకు వచ్చి సహకరిస్తారని ఆశిస్తున్నామని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు

# పట్టా భూముల్లో బైపాస్ పనులు మొదలెడితే చావడానికైనా సిద్ధం..

### - పెద్దబొంకూరు రైతుల ఆవేదన



పెద్దపల్లి, జులై 02 (విజన్ ఆంధ్ర ): తమ పట్టా వ్యవసాయ భూముల నుంచి బైపాస్ రోడ్డు పనులు ప్రారంభిస్తే చావడానికైనా సిద్ధమని పెద్దబొంకూరు గ్రామ రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. శిలాఫలకం, శంఖుస్థాపన ఒక చోట నిర్వహించి, ఇప్పుడు మరో ప్రాంతంలో సర్వే చేపట్టడం అన్యాయమని వారు ఆరోపించారు.
రైతుల కథనం ప్రకారం, నాలుగు నుంచి ఐదు నెలల క్రితం ప్రభుత్వ డిగ్రీ కళాశాల మరియు గోదాం మధ్య బైపాస్ రోడ్డు నిర్మాణానికి శిలాఫలకం ఆవిష్కరించి శంఖుస్థాపన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐటీ మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్ మరియు స్థానిక ఎమ్మెల్యే విజయరమణ రావుతో పాటు సంబంధిత అధికారులు హాజరయ్యారని తెలిపారు. అప్పట్లో బైపాస్ రోడ్డు పనులు అదే ప్రాంతం నుంచి ప్రారంభమవుతాయని అధికారులు స్పష్టంగా చెప్పారని రైతులు పేర్కొన్నారు.
అయితే ప్రస్తుతం శిలాఫలకం ఏర్పాటు చేసిన ప్రదేశం నుంచి కాకుండా, తమ వ్యవసాయ భూముల్లో అధికారులు సర్వే నిర్వహించడం ఆశ్చర్యానికి గురిచేస్తోందని రైతులు వాపోయారు. సుమారు 100 అడుగుల వెడల్పుతో రోడ్డు తమ భూముల మీదుగా తీసుకెళ్లే ప్రయత్నం జరుగుతోందని తెలిపారు.
ప్రక్కనే ప్రభుత్వ భూములు అందుబాటులో ఉన్నప్పటికీ వాటిని వదిలిపెట్టి తమ పట్టా భూములను లక్ష్యంగా చేసుకోవడం ఎందుకని రైతులు ప్రశ్నించారు. కష్టపడి సంపాదించిన డబ్బుతో కొనుగోలు చేసిన భూములపై అధికారులకు ఎలాంటి హక్కులు ఉన్నాయని నిలదీశారు.
ప్రజాప్రతినిధులు, ఆర్ అండ్ బీ అధికారులు, రైతులు, గ్రామస్తులతో సమావేశాలు నిర్వహించి అందరి అభిప్రాయాలు తీసుకున్న తర్వాతే బైపాస్ మార్గాన్ని ఖరారు చేశారని గుర్తుచేశారు. ఇప్పుడు ఆ నిర్ణయాన్ని మార్చడం వల్ల తమ జీవనాధారం ప్రమాదంలో పడుతుందని అన్నారు. వ్యవసాయ భూములపైనే ఆధారపడి జీవిస్తున్నామని, భూములు కోల్పోతే తమకు జీవించే మార్గం ఉండదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు వెంటనే జోక్యం చేసుకుని తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.
ప్రధాన అంశాలు
శిలాఫలకం, శంఖుస్థాపన ఒక చోట... సర్వే మరో చోట.
పట్టా వ్యవసాయ భూముల్లో బైపాస్ రోడ్డు ప్రతిపాదనపై రైతుల నిరసన.
ప్రభుత్వ భూములు ఉండగా తమ భూములను ఎందుకు తీసుకుంటున్నారని ప్రశ్న.
జిల్లా కలెక్టర్, ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకుని న్యాయం చేయాలని రైతుల విజ్ఞప్తి చేశారు

# ఏపీ లో మా బిడ్డలు డెలివరీ అయితే టీజీ లో డబ్బులు ఇవ్వరా?

## - రాష్ట్ర లేబర్ కమీషనర్ కు భవన నిర్మాణ కార్మికుల వినతి"

వేంసూరు,జూలై 02 (విజన్ ఆంధ్ర) న్యూస్: ఖమ్మంజిల్లా సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని వేంసూరు,కల్లూరు మండలాలకు చెందిన భవన నిర్మాణ కార్మికులు సీఐటీయూ అనుబంధ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు మల్లూరు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్ లోని ఆర్టీసీ క్రాస్ రోడ్డు దగ్గరలో గల టంగుటూరి అంజయ్య కార్మిక సంక్షేమ భవనం(తెలంగాణ రాష్ట్ర లేబర్ కమిషనర్ కార్యాలయం) లో అదనపు కమిషనర్ ఈ.గంగాధర్, వెంకటరెడ్డి లను కలసి కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై వివరించారు.వివరాల్లోకి వెళితే గత నెల రోజుల నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఆసుపత్రులలో డెలివరీ అయిన తెలంగాణా భవన నిర్మాణ కార్మికుల కుమార్తెలకు,భార్యలకు తెలంగాణా భవన నిర్మాణ కార్మికుల సంక్షేమబోర్డు ఇచ్చే ముప్పయి వేల రూపాయల ఆర్థికసాయంకు మీసేవ కేంద్రాలలో దరఖాస్తులు ఆన్లైన్ కావడం లేదని,ఏపీ లో డెలివరీ అయితే టీజీ లో డబ్బులు ఇవ్వరా అని ప్రశ్నిస్తు వినతిపత్రాలు ఇచ్చారు.వెంటనే సర్వర్ లో మార్పులు చేసి ఏ రాష్ట్రీలో డెలివరీ లు అయినా ఆన్లైన్ చేసుకునేలా అవకాశం ఇచ్చి పాత పద్ధతిలోకి మార్చి న్యాయం చేయాలని పేర్కొన్నారు.అంతే కాకుండా సి ఎస్ సి హెల్త్ టెస్టుల లీజు రద్దు చేసి కార్మికులకు నేరుగా వైద్య పరీక్షల కోసం ఆర్థిక సాయం అందించాలని,కార్మికుల పిల్లలకు చదువుల కోసం స్కాలర్షిప్పులు ఇవ్వాలని,కార్మికుని స్వంత గృహ నిర్మాణానికి బోర్డ్ నుండి ఐదు లక్షల రూపాయలు వరకు ఇవ్వాలని,55 ఏళ్ళు నిండిన భవన నిర్మాణ కార్మికులకు నెలకు ఆరువేల రూపాయల చొప్పున పెన్షన్ ఇవ్వాలని,కార్మిక సంఘాల నాయకులతో బోర్డు అడ్వైజరీ కమిటీ ఏర్పాటు చేయాలని,సహజ మరణానికి ఇచ్చే రెండు లక్షల రూపాయల ఆర్థిక సాయాన్ని ఐదు లక్షలకు పెంచాలని,ప్రైవేట్ ఇన్సూరెన్స్ సంస్థలకు అవకాశం లేకుండా అన్ని పథకాలను నేరుగా ప్రభుత్వమే బోర్డు ద్వారా అందించాలని,ప్రసూతి,వివాహ సమయంలో ఇచ్చే ముప్పయి వేల సాయాన్ని లక్ష రూపాయలకు పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో: వేంసూరు మండల పరిధిలోని వెంకటాపురం గ్రామ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు షేక్ బాజీ,మండల మహిళా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకురాలు పర్సా సరోజిని, చిన్నమల్లేల గ్రామ నాయకులు పుచ్చకాయల వెంకటేశ్వరరావు,కల్లూరు మండల బాధ్యులు ఇనపనూరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# కోదండ రామాలయ అభివృద్ధికి ముందుకు వచ్చిన దాతలు

గోపాలపేట 2 (విజన్ ఆంధ్ర) : గోపాల్పేట మండలంలోని దాదాపు 100 సంవత్సరాలు ఉన్నటువంటి రామాలయం గుడి పైకప్పు మరమ్మతుల కోసం సర్పంచ్ కుర్రోళ్ళ స్వప్న భాస్కర్, లగ్గి శెట్టి ప్రకాష్, జగన్ నాయక్ దాతల సహకారంతో రామాలయం గుడి పై స్లాబ్ వేయించడం జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు

## శ్రీ చక్ర యంత్ర ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే విజయుడు

అలంపూర్ జూలై 02 (విజన్ ఆంధ్ర బ్యూరో) : ఐదోవ శక్తి పీఠం శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలను ఎమ్మెల్యే విజయుడు దర్శించుకున్నారు. అనంతరం శ్రీ జోగులాంబ దేవి ఆలయంలో శ్రీ చక్ర యంత్ర ప్రతిష్టాపన కార్యక్రమం శృంగేరి శారద పీఠాధిస్వరులైన జగద్గురు శంకరాచార్య శ్రీ శ్రీ భారతి తీర్థం మహా సన్నిధానం వారి అనుగ్రహంతో శ్రీ శ్రీ విధుశేఖర భారతి సన్నిధానం వారి అమృత హస్తముల చేత కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, పూజారులు మరియు బిఆర్ఎస్ సీనియర్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## నూతనంగా పునః ప్రారంభమైన గంగమ్మ దేవాలయాన్ని సందర్శించిన మంత్రి ఆనం రామానారాయణ రెడ్డి, ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి



ప్రొద్దుటూరు, జూలై 02 (విజన్ ఆంధ్ర) పొద్దుటూరు పట్టణంలో గల గంగమ్మ దేవాలయం (పప్పుల బజార్) వీధి నందు నూతనంగా నిర్మించి పునః ప్రారంభమైన శ్రీశ్రీశ్రీ గంగమ్మ దేవాలయాన్ని గురువారం సాయంత్రం దేవాలయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి , స్థానిక ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి అమ్మవారిని సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం మంత్రి రామ నారాయణరెడ్డి, వరదరాజు రెడ్డిని ఆలయ నిర్వాహకులు మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురాంరెడ్డి ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో మాజీ యంపిపి నంద్యాల రాఘవరెడ్డి, ముస్లిం మైనారిటీ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ ముక్తియార్, పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు

## గజ్జెల రాజు ఎన్నిక పార్టీకి నూతన ఉత్సాహం: కాంగ్రెస్ నాయకులు

ముస్తాబాద్,జూలై2( విజన్ ఆంధ్ర) : రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గజ్జెల రాజును కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి ఆయన సేవలను కొనియాడారు.మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఏళ్ల బాల్‌రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ కొండం రాజిరెడ్డి మాట్లాడుతూ గజ్జెల రాజు ఎన్నిక పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపిందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు పార్టీ బలోపేతానికి ఆయన కృషి చేయాలని ఆకాంక్షించారు.గజ్జెల రాజు మాట్లాడుతూ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ప్రజలకు అందుబాటులో ఉండి పార్టీ అభివృద్ధికి, ప్రజా సేవకు అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు, ఉప సర్పంచ్లు, వార్డ్ సభ్యులు, గ్రామ శాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ కార్యకర్తలు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొని గజ్జెల రాజుకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# చర్లలో వన మహోత్సవం

## మొక్కలు నాటిన డిప్యూటీ కలెక్టర్ మురళి



చర్ల, జూలై 2 (విజన్ ఆంధ్ర) : చర్ల గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా వన మహోత్సవం కార్యక్రమాన్ని అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు,మన భూమి – మన బాధ్యత, మొక్క నాటుదాం – భవిష్యత్తును కాపాడుదాం అనే నినాదంతో చేపట్టిన ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ మురళి, తహసీల్దార్ (ఎంఆర్ఓ) శ్రీనివాసరావు, ఎంపీడీవో ఈదయ్య, హాజరై, మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఆకుపచ్చ చర్ల – ఆరోగ్యకరమైన చర్ల

పచ్చదనాన్ని పెంపొందించడం ద్వారా స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యం తో మొక్కలను నాటడం మరియు వాటిని సంరక్షించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని డిప్యూటీ కలెక్టర్ మురళి ఈ సందర్భంగా గుర్తు చేశారు,పర్యావరణ సమతుల్యతను కాపాడటానికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో చర్ల మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పూజారి సామ్రాజ్యం,వీరితో పాటు వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులు, సర్పంచ్ లు మరియు సిబ్బంది హాజరై, మొక్కలు నాటే కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు

# నిత్యనరకంలో లింగాపురం రైస్ మిల్ వీధి

## అధికారుల నిర్లక్ష్యంపై సర్పంచ్ మండిపాటు

చర్ల, జూలై 2 (విజన్ ఆంధ్ర) : ప్రభుత్వం మంజూరు చేసినా క్షేత్రస్థాయిలో పనులు మాత్రం ముందుకు సాగడం లేదు, చర్ల లింగాపురం పంచాయతీ పరిధిలోని రైస్ మిల్ వీధిలో రహదారి నిర్మాణానికి నిధులు మంజూరైనప్పటికీ, ఇప్పటికీ పనులు ప్రారంభం కాకపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారి దుస్థితికి నిదర్శనం పనులు మొదలు పెట్టకపోవడం, వర్షాలు కురవడంతో ఈ రహదారి పూర్తిగా బురదమయంగా మారి, రాకపోకలకు వీలులేని విధంగా తయారైంది, వాహనదారులు, పాదచారులు ప్రమాదకరమైన గుంతల మధ్య, బురదలో నరకయాతన అనుభవిస్తూ ప్రయాణం చేయాల్సి వస్తోంది,

అధికారుల నిర్లక్ష్యంపై సర్పంచ్ మండిపాటు

ఈ దుస్థితిపై లింగాపురం సర్పంచ్ గుగులోత్ మంగ ఆవేదన వ్యక్తం చేశారు, రహదారి నిర్మాణానికి అనుమతులు వచ్చి చాలా కాలమైనా, అధికారులు ఎందుకు తాత్సారం చేస్తున్నారో అర్థం కావడం లేదని వర్షాకాలంలో ఈ దారిలో ప్రయాణం అంటేనే ప్రజలు భయపడుతున్నారని ఆమె పేర్కొన్నారు



గ్రామ ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, పెండింగ్‌లో ఉన్న రహదారి నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించాలని ఆమె డిమాండ్ చేశారు, కనీస సౌకర్యమైన రహదారిని ఏర్పాటు చేసి, ప్రజలకు శాశ్వత పరిష్కారం చూపాలని సర్పంచ్ కోరారు.

# ఉరేసుకొని వృద్ధురాలి ఆత్మహత్య

మందమర్రి, జూలై 2 (విజన్ ఆంధ్ర) : జీవితం మీద విరక్తి చెంది వృద్ధురాలు ఆత్మహత్య చేసుకున్న ఘటన రామకృష్ణాపూర్ పట్టణంలోని భగత్ సింగ్ నగర్లో గురువారం చోటు చేసుకుంది. స్థానిక ఎస్సై జాడి శ్రీధర్ తెలిపిన వివరాల ప్రకారం ఇంట్లో ఒంటరిగా ఉంటున్న శారీఫాబీ (71) గదిలో రేకులకు ఉన్న ఇనుప పైపుకు చున్నీతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు చెప్పారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

# ఎన్‌టీపీసీలో ఎల్‌టీ స్విచ్‌గేర్ శిక్షణ మాడ్యూల్ ప్రారంభం!!



## ఎస్ఐఆర్ సర్వేలో ప్రజలు సహకరించాలి

బెల్లంపల్లి జులై 2 విజన్ ఆంధ్ర ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా తాండూర్ మండలంలోని బూత్‌లలో ఓటరు జాబితా సవరణకు సంబంధించిన ప్రత్యేక సర్వే నిర్వహించారు. దరఖాస్తుల స్వీకరణతో పాటు పత్రాల ధ్రువీకరణ చేపట్టిన అధికారులు అర్హులైన ప్రతి ఓటరు తమ వివరాలను నమోదు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆర్ఐ బి. పద్మజ, కంప్యూటర్ ఆపరేటర్ దాసరి మహేష్, కాంగ్రెస్ నాయకులు ఎండి. ఈసా, పెట్టెం విష్ణుకళ్యాణ్, ఎండి. జుబేర్, బీఎల్‌వోలు విజయలక్ష్మి, సుజాత, బీఎల్ఏ అబ్దుల్ రెహమాన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

**- ఉద్యోగుల నైపుణ్యాల పెంపునకు మరో ముందడుగు**

**- సురక్షిత నిర్వహణకు ఎన్‌టీపీసీ వినూత్న చర్య**

పెద్దపల్లి బ్యూరో చీఫ్, జూలై 2 (విజన్ ఆంధ్ర) : జాతీయ విద్యుత్ భద్రతా వారోత్సవాన్ని పురస్కరించుకుని ఎన్‌టీపీసీ తెలంగాణలోని ఎలక్ట్రికల్ మెయింటెనెన్స్ విభాగం ఉద్యోగుల్లో సాంకేతిక నైపుణ్యాలు, భద్రతా అవగాహన పెంపొందించే లక్ష్యంతో వాస్తవ పరిమాణంలో రూపొందించిన ఎల్‌టీ స్విచ్‌గేర్ శిక్షణ మాడ్యూల్‌ను అభివృద్ధి చేసి అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ ఆధునిక శిక్షణ కేంద్రాన్ని సీజీఎం ముకుల్ రాయ్ ప్రారంభించగా, జీఎం అవిజిత్ దత్తా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ మాడ్యూల్‌లో పూర్తిస్థాయి ఎల్‌టీ స్విచ్‌గేర్ ప్యానెల్‌తో పాటు ఎల్‌టీ సర్క్యూట్ బ్రేకర్, స్విచ్ ఫ్యూజ్ యూనిట్ (ఎస్ఎఫ్‌యూ), మోల్డెడ్ కేస్ సర్క్యూట్ బ్రేకర్ (ఎంసీసీబీ) వంటి కీలక పరికరాలను ఏర్పాటు చేశారు. ముఖ్యంగా ఆపరేషన్ ఇంజినీర్లు, ఆపరేటర్లు, ఈఎండీ సిబ్బందికి ప్రత్యక్షంగా పరికరాలను పరిశీలిస్తూ వాటి నిర్మాణం, పనితీరు, భద్రతా వ్యవస్థలు, లోపాల గుర్తింపు, నిర్వహణ విధానాలపై సమగ్ర అవగాహన కల్పించేలా ఈ శిక్షణ మాడ్యూల్‌ను



రూపొందించారు. సిద్ధాంతపరమైన పరిజ్ఞానాన్ని క్షేత్రస్థాయి అనుభవంతో అనుసంధానిస్తూ ఉద్యోగుల్లో ఆత్మవిశ్వాసం, సాంకేతిక నైపుణ్యాలు, భద్రతా ప్రమాణాలపై మరింత స్పష్టత పెంపొందించడంలో ఇది కీలకంగా ఉపయోగపడనుంది. రోజువారీ కార్యకలాపాల్లో సురక్షితమైన పనివిధానాలను అలవర్చుకోవడంతో పాటు నిర్వహణ సామర్థ్యాన్ని మెరుగుపర్చేందుకు ఈ వేదిక దోహదం చేయనుంది అని తెలిపారు. ఉద్యోగుల సామర్థ్యాభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ, వినూత్న శిక్షణా కార్యక్రమాల ద్వారా భద్రత, నాణ్యత, విశ్వసనీయతకు అత్యున్నత ప్రమాణాలు నెలకొల్పాలన్న తన నిబద్ధతను ఎన్‌టీపీసీ తెలంగాణ మరోసారి చాటుకుంది అని వెల్లడించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వానికి చర్చలకు వచ్చే ధైర్యం లేదు

### – గజ్వేల్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి

గజ్వేల్, 02 జూలై 2026 (విజన్ ఆంధ్ర) : బీసీ సంక్షేమ శాఖలో జరిగిన అవినీతిపై చర్చలకు పిలిచి, తీరా తెలంగాణ భవన్‌కు వచ్చిన మాజీ మంత్రి హరీష్ రావు, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌లను అరెస్ట్ చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ సిగ్గుచేటైన చర్య అని గజ్వేల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. గజ్వేల్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ బీసీ సంక్షేమంలో అవినీతి జరిగిందంటూ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ మంత్రులే చర్చకు రావాలని సవాల్ విసిరారు. తీరా వారు తెలంగాణ భవన్‌కు చేరుకోగానే మంత్రులు రాకుండా, పోలీసులను పంపి అరెస్ట్ చేయించడం వారి పిరికితనానికి నిదర్శనం అని, అస్సలు



బీసీ సంక్షేమంలో ఎన్ని కోట్ల అవినీతి జరిగిందో కాంగ్రెస్ మంత్రులకే కనీస స్పష్టత లేదన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన 6 గ్యారంటీల హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. అధికారంలోకి వచ్చిన ఈ కొద్ది కాలంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏకంగా నాలుగు లక్షల కోట్ల రూపాయల అప్పులు తీసుకొచ్చారు. కానీ, ఆ తెచ్చిన అప్పుతో రాష్ట్రంలో ఏ ఒక్క అభివృద్ధి పని కూడా చేయలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల అత్యంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆరు పంటలు పండించిన రైతులకు దాదాపు 30 లక్షల కోట్ల రూపాయల రైతుబంధు సహాయాన్ని బాకీ పడ్డారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పంటలు పండక, అప్పుల పాలై రైతులు చనిపోతుంటే, కనీసం వారికి అందాల్సిన రైతు బీమాను కూడా అందించలేని దౌర్భాగ్య స్థితిలో ఈ ప్రభుత్వం ఉందన్నారు. ప్రజా సమస్యలను పక్కనబెట్టి, ప్రతిపక్షాల గొంతు నొక్కడమే ధ్యేయంగా పెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ గంగిశెట్టి చందనా రవీందర్, వైస్ చైర్ పర్సన్ పద్మాబాయి నర్సింగరావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, గజ్వేల్ మండల పార్టీ అధ్యక్షుడు బెండ మధు, పట్టణ అధ్యక్షుడు నవాజ్ మీరా, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ఉడెం కృష్ణారెడ్డి, కౌన్సిలర్లు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆకుల దేవేందర్, హైదర్ పటేల్, స్వామి చారి, సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకి భరోసా






పెద్దపల్లి బ్యూరో చీఫ్, జూలై 2 (విజన్ ఆంధ్ర) : కష్టం వస్తే 'మేమున్నాం' అని ముందుకు వచ్చే చేతులు అరుదవుతున్న రోజులివి. అలాంటిది, ఒకే ఇంట్లో ఐదు నెలల వ్యవధిలోనే ఇద్దరు తనువులు చాలించి, చీకట్లోకి నెట్టబడిన ఓ కుటుంబానికి 'నేనున్నాను' అంటూ కొండంత అండగా నిలిచారు యువనేత, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి. తన సేవా దృక్పథంతో రామగుండం నియోజకవర్గంలో ఆపద్బాంధవుడిగా మారిన ఆయన, తాజాగా గోదావరిఖని మార్కండేయ కాలనీ శ్రీ బాలాజీ నగర్‌లో ఒక హృదయ విదారక ఉదంతంలో స్పందించిన తీరు అందరినీ కదిలిస్తోంది.

ఒకే ఇంట్లో రెండు విషాదాలు.. ఛిన్నాభిన్నమైన కుటుంబం

రెడ్డిమల్ల సాత్విక్ కుటుంబానికి కాలం కఠిన పరీక్ష పెట్టింది.

**- సేవకు బ్రాండ్ అంబాసిడర్**

**- వీహెచ్ఆర్ ఫౌండేషన్**

**- కన్నీటి నిలయంలో హరీష్ రెడ్డి భరోసా..!!**

**పేగుబంధం, స్నేహబంధం, రక్త బంధం అన్నీ కూడా కమర్షియల్ కోణంలో స్వార్థం పేరుకుపోతున్న నేటి సమాజంలో మానవత్వం, సేవా దృక్పథం నిజంగా ప్రశంసనీయం. సమాజానికి అంకితభావంతో చేస్తున్న కృషి అందరికీ స్ఫూర్తి.**

**ఆ విహెచ్ ఆర్ ఫౌండేషన్ సేవలపై ప్రత్యేక "వార్తా కథనం".**

కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉండి నడిపించాల్సిన తండ్రి రెడ్డిమల్ల ఈశ్వర్ అకాల మరణం చెందారు. ఆ గాయం మానకముందే, కేవలం ఐదు నెలల వ్యవధిలోనే తమ్ముడు రీత్విక్ కూడా అనంత లోకాలకు వెళ్లిపోయాడు. కళ్లముందే ఇద్దరు ప్రాణ సమానులు దూరమవడంతో, ఆ కుటుంబం గుండె లయ తప్పింది. కన్నీరు మున్నీరవుతూ, దిక్కుతోచని స్థితిలో ఉన్న ఆ తల్లిని, సాత్విక్‌ను ఓదార్చే వారే కరువయ్యారు.

తక్షణమే స్పందించిన వ్యాల్ల హరీష్ రెడ్డి

ఈ హృదయ విదారక వార్త తెలియగానే, రాజకీయాలకు అతీతంగా కేవలం మానవత్వమే పరమావధిగా వ్యాల్ల హరీష్ రెడ్డి ఆ ఇంటికి పరుగున వెళ్లారు. తీవ్ర విషాదంలో ఉన్న ఆ కుటుంబ సభ్యులను కలిసి, వారి కన్నీళ్లు తుడిచారు. కష్టకాలంలో అధైర్యపడొద్దని, గుండె నిబ్బరంతో ఉండాలని ఓదార్చారు. వారి దీనమైన ఆర్థిక పరిస్థితిని అడిగి తెలుసుకుని, తక్షణ సహాయంగా రూ.10,000 నగదును అందజేశారు.

"బాధలో ఉన్నప్పుడు ఇచ్చే భరోసా వంద కోట్ల కంటే ఎక్కువ. ఈ కష్టకాలంలో రెడ్డిమల్ల సాత్విక్ కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీతో పాటు మా 'విహెచ్ఆర్' ఫౌండేషన్' ఎల్లప్పుడూ అండగా ఉంటుంది. భవిష్యత్తులో కూడా ఆ కుటుంబానికి అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తాం."

వ్యాల్ల హరీష్ రెడ్డి

సేవకు బ్రాండ్ అంబాసిడర్: వీహెచ్ఆర్ ఫౌండేషన్

కేవలం ఇదొక్కటే కాదు.. రామగుండం నియోజకవర్గంలో ఎక్కడ ఏ కష్టం వచ్చినా, ఎవరు ఆపదలో ఉన్నా విహెచ్ఆర్ ఫౌండేషన్ పేరు ముందు వరుసలో ఉంటుంది. సమాజంలో వెనుకబడిన వర్గాలకు, ఆపదలో ఉన్న పేదలకు తక్షణ సాయం అందించడంలో ఈ ఫౌండేషన్ ఒక 'ఆశాదీపం'లా మారింది. వ్యాల్ల హరీష్ రెడ్డి ఆధ్వర్యంలో నడుస్తున్న ఈ ఫౌండేషన్ ద్వారా నిరుపేద విద్యార్థులకు విద్యా సహాయం, అత్యవసర వైద్య ఖర్చుల భరింపు, అనాథలకు, వృద్ధులకు అండగా నిలవడం, నిరుపేద యువతుల వివాహం కోసం ఖర్చులు, పట్టు వస్త్రాలు అందజేత లాంటి ఎన్నో సేవా కార్యక్రమాలు నిరంతరం సాగుతూనే ఉన్నాయి.

శభాష్ మీ సేవలు అంటూ కితాబు

పదవులు ఉన్నా లేకపోయినా ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకోవడమే నిజమైన రాజకీయం అని నమ్మే వ్యక్తిగా వ్యాల్ల హరీష్ రెడ్డి పలువురి ప్రశంసలు మన్ననలు పొందుతున్నాడు. సాత్విక్ కుటుంబానికి ఆయన అందించిన ఈ సాయం, చూపిన మానవత్వం స్థానికంగా ఉన్న ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది. "హరీష్ అన్న లాంటి నాయకుడు ఉంటే, మాకు ఏ కష్టమొచ్చినా ధైర్యంగా ఉండొచ్చు" అంటూ నియోజకవర్గ ప్రజలు ఆ ఫౌండేషన్ సేవలను కొనియాడుతున్నారు. హరీష్ రెడ్డి చూపిన ఈ చొరవ నిజంగానే సమాజంలో మారుతున్న మానవీయ విలువలకు ఒక అద్దం పడుతోంది. వారు చేస్తున్న సేవలకు మా పత్రిక అందిస్తోంది శుభాకాంక్షల సలాం